ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising సంప్రదించండి
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
9010972526

గురువారం | 06-08- 2026 | సంపుటి: 17, సంచిక : 124, | నిజామాబాద్, | పేజీలు : 12, | వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు

# సహకరించండి

## తెలంగాణ-మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయండి

**జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**

**పీఎంకు రాసిన లేఖ... పీఎంవో స్పందనపై చర్చ..**

**చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపిన కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్**



ఢిల్లీ: ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్ శక్తికి పంపిన లేఖ విషయాన్ని ముఖ్యమంత్రి జల్‌శక్తి మంత్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్

తరువాయి 2వ పేజీలో...



### 22ఏ భూముల పేరిట ఒక్క అర్హుడికీ

# అన్యాయం జరగదు

**కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు**

**ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలి**

**అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి**

**22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలి**

**రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు**

హైదరాబాద్, ఆగస్టు 5 (ప్రజాకలం) :
రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార& పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదు లు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి,

తరువాయి 2వ పేజీలో...

### తెలంగాణ సాగు, తాగునీటి ప్రయోజనాలపై

# ఏపీ కుట్ర

**మాజీ మంత్రి టి. హరీశ్‌రావు**

**జీఆర్ఎంబీ అజెండాలో తెలంగాణకు చెందిన 7 ప్రాజెక్టులపై అభ్యంతరాల ఆరోపణ**

**సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇంజినీర్ల మౌనంపై తీవ్ర విమర్శలు**

**రాష్ట్ర హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి**



హైదరాబాద్, ఆగస్టు 5 (ప్రజాకలం) :
తెలంగాణ సాగు, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, అలాంటి కీలక అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు తీవ్రంగా ప్రశ్నించారు. ఈ నెల 18న జరగను న్న గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ ఎంబీ) సమావేశం పూర్తిగా ఏపీ ప్రయోజనాలకు అనుకూలంగా నిర్వహించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలి

**టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ - టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

నిజామాబాద్, ఆగస్టు 5 (ప్రజాకలం) :
రాష్ట్రాన్ని అమ్మవారు సుభిక్షంగా ఉంచాలని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్లో నిర్వహించిన బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనమెత్తి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా ప్రతి ఆషాడమాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖశాంతులు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను టీఎన్జీవోస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త, నుడాచైర్మన్ కేశ వేణు, కార్పొరేషన్ చైర్పర్సన్ ఉమారాణి, శేఖర్ గౌడ్



రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, రామకృష్ణ దయాకర్ గౌడ్ టీఎన్జీవోస్ అధ్యక్షులు సుమన్ కుమార్, కార్యదర్శి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతి నిధులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



3

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

## కలం కౌంటర్



### టెలికాం, డిజిటల్ సేవల్లో తెలంగాణ

# దూసుకుపోతోంది

### - లోక్‌సభలో కేంద్రం వెల్లడి

**- భారత్‌నెట్‌తో 10,833 గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ**

**- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వేగంగా 4జీ, 5జీ సేవల విస్తరణ**

**- లోక్ సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి సింధియా**



ఖమ్మం ఆగష్టు 05(ప్రజా కలం న్యూస్ )
భారత్‌నెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బ్రాడ్‌బ్యాండ్ సేవలు, మొబైల్ నెట్‌వర్క్ విస్తరణపై కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో కీలక వివరాలను వెల్లడించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

**తెలంగాణలోని**

**అన్ని గ్రామాలకు నెట్ వర్క్ లక్ష్యం**

రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ పాలన, విద్య, వైద్యం, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు టెలికాం మౌలిక వసతులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు భారత్‌నెట్ ప్రోగ్రామ్‌ను

తరువాయి 2వ పేజీలో...




## ప్రథమ పౌరుడా..
## పాలనపై దృష్టి పెట్టు, పంచాయితీలపై కాదు

- సీనియారిటీని కాదని ప్రజలు నీకు అవకాశం ఇచ్చారు.
- చిన్న ఊరు చిన్న వయసు ఎంతో భవిష్యత్తు ఉంది
- పెద్ద నాయకులు తెలవగానే సరిపోదు పెద్ద మొత్తంలో నిధులు తేవాలి.
- కుల మతాలు రాగద్వేషాలకు అతీతంగా ఉంటానని ప్రమాణం చేయలేదా.??
- పక్షపాతం కాదు.పరిపాలనే అసలు గుర్తింపు కావాలి.
- సర్పంచ్ వ్యవహార శైలిపై గూడెం లో గుసగుసలు??

2

# మెటా క్షమాపణ

**ప్రధాని మోదీ వీడియో తొలగింపుపై కేంద్రానికి మెటా వివరణ**

**డీప్‌ఫేక్‌లు, అక్రమ కంటెంట్‌పై కఠిన చర్యలకు హామీ**

**సోషల్ మీడియా సంస్థలకు పూర్తి బాధ్యత ఉంటుందని కేంద్రం స్పష్టం**

**భారత చట్టాలు, నియంత్రణలను తప్పనిసరిగా పాటించాలని సూచన**

**సాంకేతిక లోపమే కారణమని మెటా వివరణ.. అసంతృప్తిగా ప్రభుత్వం**



న్యూఢిల్లీ, ఆగస్టు 05: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన వీడియోను ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల నుంచి తాత్కాలికంగా తొలగించిన ఘటనపై మెటా భారత ప్రభుత్వానికి క్షమాపణలు తెలిపినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సమన్ల నేపథ్యంలో మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పాటు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులను కలిసి వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. సమావేశంలో జరిగిన లోపాలపై విచారం వ్యక్తం చేసిన మెటా ప్రతినిధులు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వీడియో తొలగింపు అంశంతో పాటు సోషల్ మీడియా వేదికల్లో వేగంగా విస్తరిస్తున్న డీప్‌ఫేక్ వీడియోలు, బాలల లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్, మహిళలను కించపరిచే పోస్టులు,

తరువాయి 2వ పేజీలో...

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సహకరించండి

మొదటి పేజీ తరువాయి...

అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. CWPRS అధ్యయనం ప్రకారం 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందన్నారు. ముంపులోనూ 50 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని కేంద్ర మంత్రి పాటిల్‌కు సీఎం వివరించారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా కావల్సినంత నీరు సరఫరా చేయలేమని, కాబట్టి 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను సీఎం కోరారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరాతో విద్యుత్ వినియోగం భారం ఉండదని, ఈ నేపథ్యంలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పూర్తిగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీటి వసతి ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తొలుత తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. ఆ తర్వాత తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని జల్‌శక్తి మంత్రి ముఖ్యమంత్రికి తెలిపారు.

సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ.శ్రీధర్ పాల్గొన్నారు.

**పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, డిండిలకు పర్యావరణ అనుమతులు ఇవ్వండి**

పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్లమెంట్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులను వ్యయం చేసిందని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయని, ఫలితంగా ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు సానుకూలత నేపథ్యంలో ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం, డిజిటల్ సేవల్లో తెలంగాణ దూసుకుపోతోంది

మొదటి పేజీ తరువాయి...

ఆమోదించినట్లు కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో భారత్‌నెట్ ప్రాజెక్ట్ కింద ఈ ఏడాది జూన్ 30 నాటికి 10,833 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రగతి ఇలా..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 361 గ్రామాలు మొబైల్ నెట్‌వర్క్ కలిగి ఉండగా.. అందులో 357 గ్రామాలు 4జి/5జి సేవలను పొందుతున్నాయి. ఖమ్మం జిల్లాలో 356 గ్రామాలు మొబైల్ నెట్‌వర్క్‌ను కలిగి ఉండగా, 355 గ్రామాలు 4జి/5జి సేవల పరిధిలోకి వచ్చాయి.

మొబైల్ 4జీ, 5జీ సేవల విస్తరణ

తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 10,022 గ్రామాలు మొబైల్ నెట్‌వర్క్ కలిగి ఉండగా.. అందులో 9,929 గ్రామాలు 4జి/5జి సేవలు పొందుతున్నాయని కేంద్రం స్పష్టం చేసింది. డిజిటల్ భారత్ నిధి ద్వారా పలు ప్రాజెక్టులు చేపట్టగా.. రాష్ట్రంలో 412 మొబైల్ టవర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పోస్టల్ రంగంలో ఆధునిక సేవలు

తెలంగాణలో పోస్టల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ పలు చర్యలు తీసుకుందని కేంద్ర మంత్రి తెలిపారు.

అధునాతన పోస్టల్ టెక్నాలజీ ద్వారా రాష్ట్రంలోని 5,427 బ్రాంచ్ పోస్టాఫీసులను సన్నద్ధం చేశారు. తపాలా, బ్యాంకింగ్, బీమా సేవలతో పాటు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా పొదుపు ఖాతాలు, ఏటీఎమ్ యాక్సెస్, డీబీటీ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు నిరంతరం కొనసాగుతున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

## ప్రథమ పౌరుడా.. పాలనపై దృష్టి పెట్టు,

# పంచాయితీలపై కాదు

- సీనియారిటీని కాదని ప్రజలు నీకు అవకాశం ఇచ్చారు.
- చిన్న ఊరు చిన్న వయసు ఎంతో భవిష్యత్తు ఉంది
- పెద్ద నాయకులు తెలవగానే సరిపోదు పెద్ద మొత్తంలో నిధులు తేవాలి.
- కుల మతాలు రాగద్వేషాలకు అతీతంగా ఉంటానని ప్రమాణం చేయలేదా.??
- పక్షపాతం కాదు.పరిపాలనే అసలు గుర్తింపు కావాలి.
- సర్పంచ్ వ్యవహార శైలిపై గూడెం లో గుసగుసలు??

ఆగస్టు 5 అయినవోలు:- (ప్రజా కలం ప్రతినిధి)

గ్రామ ప్రజలు కులం, మతం, వర్గం, వయస్సు అనే తేడాలు చూడకుండా తమ ఓటుతో ఒక వ్యక్తిని గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకుంటారు. ఆ క్షణం నుంచి అతడు ఒక పార్టీకి కాదు, ఒక వర్గానికి కాదు, మొత్తం గ్రామానికి ప్రథమ పౌరుడు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, అందరికీ సమాన న్యాయం చేయడం అతని ప్రధాన బాధ్యత. అయితే అయినవోలు మండలంలోని ఓ గ్రామ సర్పంచ్ వ్యవహార శైలి ఇటీవల తీవ్ర విమర్శలకు దారి తీస్తోందనే చర్చ గ్రామంలో వినిపిస్తోంది. పాలన కంటే వ్యక్తిగత విభేదాలు, పంచాయతీలు, వర్గ రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.




ప్రజలు సీనియారిటీని పక్కన పెట్టి, చిన్న వయసులోనే నాయకత్వం వహించే అవకాశాన్ని ఇచ్చారు. భవిష్యత్తులో గ్రామానికి ఆదర్శ నాయకుడిగా నిలుస్తాడనే నమ్మకంతో బాధ్యతలు అప్పగించారు. అలాంటి అవకాశాన్ని వ్యక్తిగత అహంకారం లేదా రాజకీయ కక్షల కోసం వినియోగిస్తే, ప్రజలు పెట్టుకున్న ఆశలు ఆవిరైపోతాయి.పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు రాజ్యాంగ స్ఫూర్తితో కుల, మత, వర్గ, రాజకీయ భేదాలకు అతీతంగా అందరికీ సమానంగా సేవ చేస్తాననే భావనతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. కానీ గ్రామంలో కొందరిని చేరదీసి, మరికొందరిని దూరం పెట్టే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు.గ్రామ ప్రజలకు కావాల్సింది వివాదాలు కాదు... అభివృద్ధి. మంచి రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు, యువతకు అవకాశాలు, రైతులకు సహకారం. ఇవన్నీ వదిలిపెట్టి కుల పంచాయతీల్లో సమయం గడిపితే గ్రామాభివృద్ధి వెనుకబడిపోతుంది. పదవి శాశ్వతం కాదు... కానీ మంచి పేరు శాశ్వతం. గ్రామ ప్రజలు ఇప్పటికైనా సర్పంచ్ తన పనితీరును మార్చుకుని, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా, అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని కోరుతున్నారు.

## 22ఏ భూముల పేరిట ఒక్క అర్హుడికీ

# అన్యాయం జరగదు

మొదటి పేజీ తరువాయి...

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్-మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలి

22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు.

22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు.ప్రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు.22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఎ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు - ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# ఆర్టీసీ బస్సు కోసం నీలిపల్లి విద్యార్థుల నిరసన

ప్రజా కలం ఆగస్టు 5 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీలి పల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం విద్యార్థులు, గ్రామస్తులు రోడ్డెక్కి నిరసన చేపట్టారు. మండలంలోని చర్ల గార్లపాడు స్టేజ్ వద్ద వారి ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... నీలిపల్లి గ్రామం నుండి ప్రతిరోజు సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం గద్వాల్, మల్దకల్ ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారని తెలిపారు. అయితే తమ గ్రామానికి సరైన ఆర్టిసి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల చదువుకో తీవ్ర అంతరాయం కలువుతోందని, ఎంతోమంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని




ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను ఆర్టీసీ అధికారులకు విన్నవించగా రేపు పంపిస్తాం ఎల్లుండి పంపిస్తాం అని నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించలేదన్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

# తెలంగాణ సాగు, తాగునీటి ప్రయోజనాలపై ఏపీ కుట్ర

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణకు చెందిన ఏడు ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీఆర్ఎంబీ అజెండాలో ప్రతిపాదించడం అత్యంత ఆందోళనకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు. అజెండా ఖరారై వారం రోజులు గడిచినా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం ఈ అంశాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు.

ప్రత్యేకించి కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలనే ప్రతిపాదన అమలైతే అది సగం తెలంగాణ రైతాంగానికి, రాష్ట్ర తాగునీటి అవసరాలకు తీవ్రమైన నష్టం కలిగించే చర్య అవుతుందని హరీశ్‌రావు అన్నారు. ఇలాంటి కీలక నిర్ణయాలను అజెండాలో చేర్చే ముందు తెలంగాణ ప్రభుత్వాన్ని ఎందుకు సంప్రదించలేదని నిలదీశారు. జీఆర్ఎంబీలో ఉన్న తెలంగాణ ఇంజినీర్లు కూడా ఈ అంశంపై ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రతిపాదనలకు పరోక్షంగా అంగీకారం తెలిపారా అనే అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతోందని హరీశ్‌రావు విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రయోజనాలను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌లకు లేదా అని ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన భాజపా ఎంపీలు రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం ముందుకు వచ్చి తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా రాష్ట్రంలోని ఒక్క ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకైనా కేంద్రం నుంచి తుది అనుమతులు తీసుకురాలేకపోయిందని హరీశ్‌రావు ఆరోపించారు. సాగు, తాగునీటి అంశాల్లో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒకే వేదికపై నిలబడి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలి

- జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్
- ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలి
- ఖమ్మం నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ఆగస్టు 05 ( ప్రజా కలం న్యూస్)

విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

బుధవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్స్ ప్రతి విద్యార్థికి అన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని అన్నారు. సమయాన్నీ వృదా చేయకుండా ఉన్న సమయాన్నీ వినియోగించుకుంటూ చదువుతో పాటు క్రీడలలో శ్రద్ద కనబర్చి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మెటా క్షమాపణ

మొదటి పేజీ తరువాయి...

ఇతర అక్రమ కంటెంట్‌పై కూడా విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలిసింది. ఇలాంటి కంటెంట్‌ను గుర్తించి వెంటనే తొలగించడంలో సోషల్ మీడియా సంస్థలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసినట్లు సమాచారం. సోషల్ మీడియా సంస్థలు కేవలం మధ్యవర్తులమని చెప్పి బాధ్యత నుంచి తప్పించుకోలేవని కేంద్రం స్పష్టం చేసినట్లు తెలిసింది. వినియోగదారులకు ఏ కంటెంట్ కనిపించాలి, ఏది ప్రాధాన్యంగా చూపించాలనే విషయాలను అల్గోరిథమ్‌ల ద్వారా సంస్థలే నిర్ణయిస్తున్నందున, ఆ కంటెంట్‌పై పూర్తి బాధ్యత కూడా వాటిదేనని ప్రభుత్వం తేల్చిచెప్పినట్లు సమాచారం. అక్రమ పోస్టుల నియంత్రణ కోసం మరింత సమర్థవంతమైన వ్యవస్థను అమలు చేయాలని అధికార వర్గాలు సూచించినట్లు తెలుస్తోంది. జూలై 23న ప్రధాని మోదీకి సంబంధించిన వీడియోను ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల నుంచి కొంతసేపు తొలగించిన అనంతరం, సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగిందని మెటా వివరణ ఇచ్చింది. అయితే ఆ వివరణతో ప్రభుత్వం పూర్తిగా సంతృప్తి చెందలేదని సమాచారం.

ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే నేతృత్వంలోని పార్లమెంటరీ సమాచార సాంకేతిక స్థాయీ సంఘం కూడా మెటా నుంచి పూర్తి వివరాలు కోరింది. ముఖ్యంగా మహిళలను అవమానించే పోస్టులు, బాలల లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను అత్యంత వేగంగా గుర్తించి తొలగించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించినట్లు తెలుస్తోంది.

సుమారు 45 నిమిషాల పాటు సాగిన సమావేశంలో మెటా గ్లోబల్ అఫైర్స్ అధికారి జోయెల్ కాప్లాన్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. భారతదేశం మెటాకు ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా ఉండటంతో, దేశ చట్టాలు, నియంత్రణలను పూర్తిగా గౌరవిస్తూ కార్యకలాపాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసినట్లు సమాచారం. వినియోగదారుల భద్రత, పారదర్శకత, అక్రమ కంటెంట్ నియంత్రణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం మెటాకు స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# ఎమ్మెల్యే చొరవతో పేదలకు అందుతున్న సాయం

## డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య

## 100 మంది లబ్ధిదారులకు రూ.41.35 లక్షల ఆర్థిక సాయం



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజా కలం) జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.41 లక్షల 35 వేల విలువైన చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజంగి నందయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జగిత్యాలలోని మోతే రోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గాజంగి నందయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. జగిత్యాలలో విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కృషితో రూ.235 కోట్ల వ్యయంతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే చొరవతో అత్యధిక ఇందిరమ్మ ఇళ్లు జగిత్యాలకు మంజూరై పేదల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల ముకుందం, ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొలిశెట్టి గంగారెడ్డి, గంగాధర్, సతీశ్, మహేశ్, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

## - నిబంధనలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలి

## - అధికారులకు అదనపు కలెక్టర్ బి. రాజ్ గౌడ్



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం) ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా, పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ్ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)తో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తులకు సంబంధించిన రికార్డులు, పెండింగ్ దరఖాస్తుల స్థితి, పరిశీలన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన వాటిని ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణీత గడువులోపు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని, అవసరమైన సమాచారాన్ని దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల ఎస్సైగా శ్యామ్ రాజ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజా కలం) కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్సైగా శ్యామ్ రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఈ బదిలీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వెంటనే కొత్త విధుల స్థానాల్లో చేరి, సంబంధిత ఎస్‌హెచ్‌ఓ లకు రిపోర్ట్ చేయాలని సూచించారు. ఉత్తర్వులు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో శ్యామ్ రాజ్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# గంజాయి విక్రేతకు 7 ఏళ్ల జైలు

## - రూ.10 వేల జరిమాన

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం)

గంజాయి సరఫరా, విక్రయాలకు పాల్పడిన నిందితుడికి జగిత్యాల జిల్లా 1వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో రేగుంట గ్రామానికి చెందిన రావులకరి నితిన్ ను న్యాయస్థానం దోషిగా తేల్చింది. 2024 మార్చి 23న అప్పటి మల్లాపూర్ ఎస్సై పి. కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి గొర్రెపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా బైక్‌పై వస్తున్న నితిన్‌ను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద సుమారు 4 కిలోల గంజాయి లభ్యమైంది. విచారణలో రాయికల్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసి మల్లాపూర్ మండల పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు తీసుకువస్తున్నట్లు తేలింది. అనంతరం గంజాయి, సెల్‌ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకుని ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై కిరణ్ కుమార్, మెట్‌పల్లి సీఐ నవీన్ దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. దర్యాప్తులో సమర్పించిన శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఫోరెన్సిక్ నివేదికలను పరిశీలించిన గౌరవ 1వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల పెంపకం, రవాణా, నిల్వ, సరఫరా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి సీఐ నవీన్, ఎస్సై కిరణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్, సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్లు రాజులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

## ఆగస్టు 10లోపు ఫారాలు సమర్పించాలి - అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజా కలం) భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇప్పటికే ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారని, వాటిని నిర్ణీత గడువులోపు ప్రజల నుంచి తిరిగి సేకరించాలని సూచించారు. ఫారాలు నింపడంలో సందేహాలు ఉంటే సంబంధిత బీఎల్ఓలు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించవచ్చని, ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఫారాల సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో బీఎల్ఓలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. కొంతమంది ఓటర్లు ప్రస్తుతం నియోజకవర్గంలో నివసించడం లేదని, ఇతర ప్రాంతాలకు మారిపోయారని లేదా వేరే చోట ఓటు నమోదు చేసుకున్నట్లు సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను నమోదు చేయాలని సూచించారు. వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 10లోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేసి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మెట్‌పల్లి తహసీల్దార్ నీత, బీఎల్ఓలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఐటీఐ ద్వితీయ దశ వాక్-ఇన్ ప్రవేశాలకు నోటిఫికేషన్

## - ఆగస్టు 5 నుండి 15 వరకు జగిత్యాల ప్రభుత్వ ఐటీఐ-ఏటీసీలో ప్రవేశాలు

## - ఐటిఐ ఏటీసీ కళాశాలప్రిన్సిపల్ గంట్యాల రవీందర్



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం) 2026–27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఐటీఐలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ( ఏటీసీ ), మరియు ప్రైవేట్ ఐటీఐలలో ద్వితీయ దశ వాక్ ఇన్ ఇంటర్వ్యూ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రభుత్వ ఏటీసీ–ఐటీఐ జగిత్యాల ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు ఈ ప్రవేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 05-08-2026 నుండి 15-08-2026 వరకు ప్రతిరోజూ వాక్-ఇన్ ప్రవేశాలు జరుగుతాయి. కొత్త అభ్యర్థులు https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించాలి. ఆన్‌లైన్ దరఖాస్తు లేకుండా ప్రవేశం లేదు. మొదటి దశ అభ్యర్థులకుసీటు రానివారు తిరిగి రిజిస్ట్రేషన్ అవసరం లేదు. వెరిఫికేషన్ అయినా, కాకపోయినా నేరుగా వాక్-ఇన్‌కు హాజరుకావచ్చు. సమయంప్రతిరోజూమధ్యాహ్నం 1.00 గంటలలోపు వచ్చిన దరఖాస్తులు అదే రోజు,ఆ తర్వాత వచ్చినవి మరుసటి రోజు పరిగణిస్తారు.ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింట్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో సంబంధిత కళాశాలకు హాజరుకావాలని తెలిపారు ప్రతిరోజూ ఉదయం ఖాళీ సీట్ల వివరాలు వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తు.మెరిట్ మరియు హాజరు సమయం ఆధారంగా రోజువారీ ప్రవేశాలు ఉంటాయన్నారు. 05-08-2026నుండి15-08-2026 వరకు పొందిన ప్రవేశమే తుది నిర్ణయం . తర్వాత ఆప్షన్ మార్పు, అవకాశం ఉండదని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత.అభ్యర్థి వయస్సు 01-08-2026 నాటికి కనీసం 14 సంవత్సరాలు ఉండాలని అన్నారు. జగిత్యాల ప్రభుత్వ ఏటీసీ/ఐటీఐలో ఇండస్ట్రీ 4.0 కోర్సులు, ఆధునిక ప్రయోగశాలలు, నాణ్యమైన శిక్షణ, జాతీయ స్థాయి ప్రమాణాలు, ప్రముఖ కంపెనీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు మరియు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు.అర్హులైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటీఐ దరూర్ క్యాంపు, జగిత్యాల కు హాజరై తమ సీటును పొందాలని కళాశాల ప్రిన్సిపల్ గంట్యాల రవీందర్ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి...

## - బీజేపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్



వెల్గటూర్, ఆగస్టు 5, ప్రజాకలం ప్రతినిధి : దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం వెల్గటూర్ లో గల ఓ ఫంక్షన్ హాల్ లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశము మండల పార్టీ అధ్యక్షుడు గోపతి జనార్దన్ అధ్యక్షతన జరుగగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో గోరంగా విఫలం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తప్పుడు విధానాలను ఎండగట్టి, ప్రజలకు తెలిసేవిధంగా చూడాలని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి బూత్ లెవల్ లో పార్టీ అభివృద్ధి చెందేలా పని చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా తాళ్ల కొత్తపేట ఉప సర్పంచ్ రంగు శ్రీకాంత్ గౌడ్ కాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు పారువెల్లి జీవన్ రావు,సంఘ వెంకటగిరి, బండారి రాజేందర్, శక్తి కేంద్రం అధ్యక్షులు శాతర్ల సుమన్, దశమంత శివన్న, బోడ కుంటి తిరుపతి, మండల కార్యవర్గ సభ్యులు కొల్లూరి జితేందర్, మండల కోశాధికారి పత్తిపాక సత్తయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు దుంపేట కిరణ్ కుమార్, మండల దళిత మోర్చా అధ్యక్షులు మారుపెల్లి తిరుపతి, మండల కార్యదర్శి ఎర్ర తిరుపతి, మండల కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్, రామగిరి రాజు, బూతు అధ్యక్షులు తనకుల సుధాకర్, కదెరే చక్రపాణి, కానే నరేష్ చారి, సంతోష ఈశ్వర్, చల్ల శ్రీనివాస్, వేముల పదమేష్, బండమీద రమేష్, మేకల శ్రీనివాస్, మెరుగు సాగర్, ఆడెపు శ్రీధర్, బిసవేణి హరీష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బీజేవైఎం నాయకులు సూతల కుమార్, బోడ కుంటి రమేష్, దాసరి రమేష్, వేల్పుల బాపు, కుదురుపాక లక్ష్మణ్, మూగల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ఆగస్టు 05 ప్రజాకలం ప్రతినిధి

ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే సత్యం హాజరై వారు మాట్లాడుతూ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రగతి వివరాలను సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలుసుకుని వాటిని పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహవినియోగాలకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, అందిస్తున్నట్లు తెలిపారు మల్లన్నపల్లి, గుమ్లాపూర్ గ్రామాలలో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని ఈ గ్రామాలలో చాలా మంది రైతులకు భూమి ఉండి పట్టాలు లేక వ్యవసాయం చేసుకుంటున్న రైతులు యూస్ ద్వారా యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సర్పంచ్ లు ఆయా గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న జీపీ,వీవో బిల్డింగ్ లు, రోడ్డు మంజూరు పూర్తి చేయాలని, అవసరమైన గ్రామాలలో కొత్తవి మంజూరి చేయాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, పేదలకు ఇండ్లు, గృహవినియోగదారులకు గృహజ్యోతి వర్తింపజేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని అన్ని పనులకు నిధులు మంజూరి చేశామని పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని వెల్లడించారు. వరద కాలువ నుంచి ఓ టీ ల ద్వారా గ్రామాలకు నీళ్లు అందించే పనులు త్వరలో పూర్తి చేసి ప్రజల తాగు నీటికి, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.అంతకు ముందు 15 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, ప్రమాద వశాత్తు మరణించిన రెండు రైతు కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున ప్రమాద బీమా ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత, ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్ కుమార్, ఏ ఓ మమత, హార్టికల్చర్ అధికారి స్వాతి, విద్యుత్ ఏఈ లు చంద్రయ్య, మండల స్థాయి అధికారులు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి మండలం జగ్గసాగర్‌లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహణ

మెట్ పల్లి రూరల్, ఆగస్టు 05:(ప్రజా కలం),మెట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో ఐసీడీఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాలు శిశువు సంపూర్ణ ఆరోగ్యానికి పునాది లాంటివని, జన్మించిన వెంటనే శిశువుకు తల్లి పాలు ఇవ్వడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఏ ఎన్ ఎం లావణ్య తెలిపారు. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల ఆహారం, విశ్రాంతి, క్రమం తప్పని వైద్య పరీక్షలు అవసరమని ఆమె సూచించారు.





ఈ సందర్భంగా తల్లి పాల ప్రాధాన్యం, శిశు పోషణ, గర్భిణుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. చిన్న పిల్లల ఎదుగుదలలో మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వడం ఎంతో ముఖ్యం అని, ఆ తర్వాత కూడా తగిన పోషకాహారంతో పాటు తల్లి పాలను కొనసాగించడం ఉత్తమమని వివరించారు. గ్రామంలో తల్లులు, మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో తల్లి–శిశు ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుంటుక మమత, అంగన్వాడీ కార్యకర్తలు శారద, పద్మ, ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు:

## - చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాస చేసిన గ్రామ ప్రజలు



మెట్ పల్లి రూరల్, ఆగస్టు 05;((ప్రజా కలం),మెట్ పల్లి మండలంలోని కోనరావుపేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్–2లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మారు గంగారెడ్డి, ఉపసర్పంచ్ జక్కని పరందాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారు గంగారెడ్డి చిన్నారులను తన ఒడిలో కూర్చొబెట్టి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అన్నప్రాస కూడా నిర్వహించారు. అలాగే ఉపసర్పంచ్ జక్కని పరందాములు కూడా పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాస కార్యక్రమాలు చేశారు. గ్రామ కార్యదర్శి కూడా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాస నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సుజాత తల్లిదండ్రులకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యకరమైన పెరుగుదల కోసం తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాణా ప్రతాప్,కారోబార్ పుల్ల శ్రీనివాస్, ఆశా వర్కర్ అంటే భాగ్యలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం) కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణం 16వ వార్డు చైతన్యనగర్ కాశీబాగ్‌కు చెందిన చిట్యాల సత్తయ్య ఇటీవల మృతి చెందగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జువ్వాడి కృష్ణారావు, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్, పట్టణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముత్యాల రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో వైభవంగా బోనాల పండుగ

## మహా లక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం) ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, శ్రీ మహా లక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు పందిరి రమేష్, నునుగొండ నరేష్, గుడికందుల అజయ్, మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజా కలం
గురువారం, ఆగస్టు 6, 2026

# మారుతున్న రాజకీయాలు

ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది? రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే పాదయాత్రల యుగానికి ప్రత్యామ్నాయం వచ్చిందా?తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు రాజకీయ విజయానికి కీలక వ్యూహంగా నిలిచాయి. 2003లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన పాదయాత్ర, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నిర్వహించిన "వస్తున్నా మీ కోసం", వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" వంటి కార్యక్రమాలు రాజకీయంగా పెద్ద మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడానికి ఇవి సమర్థమైన వేదికలుగా మారాయి.అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియా విస్తరణతో నాయకుడు ఒక గ్రామంలో చేసిన కార్యక్రమం క్షణాల్లోనే లక్షల మందికి చేరుతోంది. దీంతో ప్రజలను కలవడానికి పాదయాత్ర ఒక్కటే మార్గం కాదనే భావన బలపడుతోంది. ఇక ప్రజల అంచనాల్లో కూడా మార్పు కనిపిస్తోంది. "ఎంత నడిచారు?" అనే ప్రశ్న కంటే "ఏం చేశారు?" అనే ప్రశ్నకు ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై నాయకుల చర్యలను గమనిస్తోంది. అందుకే రాజకీయ నాయకులు కూడా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిరంతర ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇటీవలి కాలంలో మెగా జాబ్ మేళాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సంఘాలతో సమావేశాలు, రైతు అవగాహన సదస్సు లు, స్కిల్ ట్రైనింగ్ క్యాంపులు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి ఏ ఒక్క పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అమలు చేస్తున్న కార్యక్ర మాలుగా మారుతున్నాయి.అదే సమయంలో ప్రచార విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు పోస్టర్లు, భారీ బహిరంగ సభలు ప్రధాన ప్రచార సాధనాలైతే, ఇప్పుడు రీల్స్, షార్ట్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, డిజిటల్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక స్థాయిలో చిన్న సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే రాజకీయ విజయాన్ని ఒక్క అంశంతోనే ముడిపెట్టలేమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ బలం, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, ఎన్నికల సమయంలో నెలకొనే రాజకీయ వాతావరణం వంటి అనేక అంశాలు కలిసి ఫలితాలను ప్రభావితం చేస్తాయి.భారతదేశంలో డిజిటల్, సోషల్ మీడియా విస్తరణ నేపథ్యంలో, ప్రజా చర్చ మరియు ప్రజాభిప్రాయ స్వయంప్రతిపత్తి సవాలుకు గురయ్యాయి. భారతదేశపు 2019 సార్వత్రిక ఎన్నికలు, నిజమైన డిజిటల్ వినియోగ సమాజంలో జరిగిన మొట్టమొదటి జాతీయ ఎన్నికలు. ఈ ఎన్నికలలో, ఓటర్లలో సుమారు సగం మందికి డిజిటల్ మార్గాలు అందుబాటులో ఉండగా, మరో మూడో వంతు మందికి సోషల్ మీడియా అందుబాటులో ఉంది. ప్రపంచ పోకడకు అనుగుణంగా, భారతీయ రాజకీయ నాయకులు తమ మద్దతుదారులతో నేరుగా మమేకమవ్వడానికి, రోజువారీ రాజకీయ సంభాషణల కోసం సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. జిటల్ వేదికలపై కార్యకలాపాలను, అలాగే అవి విస్తృత రాజకీయ సమీకరణ నుండి ఏ విధంగా విడదీయరానివిగా ఉన్నాయో విశ్లేషిస్తుంది.ఔజూలోని దక్షిణాసియా అధ్యయనాల సంస్థ మరియు కొన్రాడ్ అడెనార్ స్టిఫ్టుంగ్ నిర్వహించిన ఒక వర్క్‌షాప్‌లో ఈ పత్రాల ముసాయిదా ప్రతులు సమర్పించబడ్డాయి."ప్రధాన మీడియా స్రవంతిని బీజేపీ తన నియంత్రణలోకి తీసుకుంది" అని కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం హెడ్ సుప్రియా శ్రీనేత్ అన్నారు.మా నిధులను స్తంభింపచేశారు. ప్రకటనలపై ఖర్చు పెట్టేందుకు మా దగ్గర డబ్బులు లేవు" అని ఆమె అన్నారు. ఎన్నికలకు ముందుగా ఆదాయపు పన్ను విభాగం తీసుకున్న చర్యల గురించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే, దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా పనిచేస్తున్నాయని, దీనిలో తమ పాత్రేమీలేదని ప్రభుత్వం అంటోంది."ఇలాంటి ఇబ్బందుల నడుమ ఓటర్లను చేరుకునేందుకు ఇన్‌ఫ్లూయెన్సర్లు వారధిలా పనిచేస్తున్నారు. మా పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం ఉండేవారితోపాటు మా వర్క్‌ను సోషల్ మీడియాలో షేర్ చేయాలనుకునేవారితో మేం కలిసి పనిచేస్తున్నాం" అని ఆమె చెప్పారు.సోషల్ మీడియాను ప్రజాస్వామ్యీకరించడంలో ఇన్‌ఫ్లూయెన్సర్లు సాయం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మాజీ పొలిటికల్ అడ్వైజర్ అంకిత్ లాల్ అన్నారు.ద దేశ్‌భక్త్ యూట్యూబ్ చానెల్ నడిపే మాజీ జర్నలిస్టు ఆకాశ్ బెనర్జీ మాట్లాడుతూ ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ హద్దులను చెరిపేసుకుంటూ ఒక్కో అడుగు ముందుకు వెళ్తున్నారని చెప్పారు.జర్మనీ నుంచి యూట్యూబ్ చానెల్ నడిపిస్తున్న ధ్రువ్ రాఠీ తాజాగా చేసిన 'ఈజ్ ఇండియా బికమింగ్ ల డిక్టేటర్‌షిప్?' వీడియోను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఆ వీడియోకు ఇప్పటివరకూ 24 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. దీనిపై ప్రభుత్వం స్పందించలేదు.'ఆ వీడియో తర్వాత డిక్టేటర్‌షిప్ అనే పదంపై చాలా చర్చ కొనసాగింది. ఇలా జరగడం నేను ముందెన్నడూ చూడలేదు" అని బెనర్జీ అన్నారు. ఇన్‌ఫ్లూయెన్సర్స్‌గా మా పని కేవలం కిటికీ తెరిచి వర్షం పడుతుందో లేదో చూడటం మాత్రమే కాదు. నీలి మేఘాలు కమ్ముకుంటున్నప్పుడు, ఓటింగ్ ద్వారా మీరు వాటిని తొలగించొచ్చని ప్రజల్లో చైతన్యం కల్పిం చడం మా బాధ్యత" అని ఆయన చెప్పారు.2029 ఎన్నికల్లో మరోసారి భారీ పాదయాత్రలే ప్రధాన అస్త్రంగా మారతాయా? లేక జాబ్ మేళాలు, సేవా కార్యక్రమాలు, డిజిటల్ కమ్యూనికేషన్, ప్రజలతో నిరంతర అనుబంధమే కొత్త రాజకీయ ఫార్ములాగా నిలుస్తుందా? దీనికి సమాధానం భవిష్యత్తులోనే తేలనుంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది? ప్రజలతో అనుసంధానమయ్యే పద్ధతులు మారుతున్నాయి? వాటికి అనుగుణంగా రాజకీయాలు కూడా కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి.

## వేంపేట్ గ్రామంలో జీపీడీపీ గ్రామసభ ఘనంగా నిర్వహణ

### - వర్షాకాల జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన



మెట్ పల్లి రూరల్,ఆగస్టు 05:(ప్రజా కలం); మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామంలో బుధవారం జీపీడీపీ (గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక) గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో,మెట్‌పల్లి ఎస్సై కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏఈఓ మమత,విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ వైద్యులు డా. నాగార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ మహిళలు, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మండల ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. జలసిరి కార్యక్రమం, గ్రామ పరిశుభ్రత, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. వర్షాకాలంలో దోమల నివారణకు ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెట్‌పల్లి ఎస్సై కిరణ్ కుమార్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పర్యవేక్షణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.వ్యవసాయ శాఖ ఏఈఓ మమత రైతులకు వ్యవసాయ సంబంధిత సూచనలు అందించగా, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. గ్రామ వైద్యులు డా. నాగార్జున వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థులందరూ గ్రామసభలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రచారి, దశకంఠ రాజు, జిల్లా శ్రీనివాస్ యాదవ్, నల్ల రాజశేఖర్ రెడ్డి, గోరుమంతుల రఘు, మగిడి శైలజ, బక్కిసోని బిరుకుల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### "సురక్షా కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" పోస్టర్ ఆవిష్కరణ

### కోరుట్లలో జిల్లా పోలీసుల సైబర్ అవగాహన






జగిత్యాల ప్రతినిధి ఆగస్ట్ 5 (ప్రజాకలం) సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సైబర్ జాగ్రూక్తా దివస్" కార్యక్రమంలో భాగంగా బుధవారం కోరుట్లలోని పీబీ ఫంక్షన్ హాల్‌లో "సురక్షా కా తిరంగా సందేశంతో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ, డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించారు. ఫేక్ లింకులు, మోసపూరిత ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి మోసాలు, క్యూ ఆర్ కోడ్ స్కామ్‌లు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు వంటి సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ, ఆధార్, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు అపరిచితులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, ఒఝఝ.ఛఎవతీఎతీఅఎవ.స్ర్తీజ.ఱఅ? లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే ఆర్థిక నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలపై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు సైబర్ నేరాలపై నాటిక ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సందేశాత్మకంగా వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్పీ అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆగస్టు స్వాతంత్ర్య మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "సురక్షా కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" ప్రచార పోస్టర్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు గంగారం, రవికిరణ్, సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ, దినేశ్, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్తు

### - ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని సాధన చేయాలి.

### - పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి (కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం):విద్యార్థులే దేశ భవిష్యత్తని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. కోరుట్లలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం మోహన్‌రావుపేట జడ్పీహెచ్ఎస్, మధాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన విధానంపై ఆరా తీశారు. మధాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కష్టాన్ని గుర్తించి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారు. ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మధ్యాహ్న భోజనం, అన్ని మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.

## అణగారిన వర్గాల ఐక్యతతోనే రాజ్యాధికారం

### ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ - ఫార్వర్డ్ బ్లాక్‌లో భారీగా చేరికలు

పెద్దపల్లి,ఆగస్టు 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలోని 25వ వార్డుకు చెందిన పలువురు యువకులు బుధవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.కుక్క చరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా,పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాలన్నీ ఐక్యంగా నిలిస్తేనే రాజ్యాధికారం సాధించడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి,సంస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ చేరికల కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ టౌన్ కన్వీనర్



కుక్క శ్రావణ్ కుమార్,25వ వార్డు సభ్యుడు మాచర్ల సాగర్,కుక్క కనకరాజు,మెహరాజ్, కుక్క అజయ్,కుక్క ఆదర్శ్,కుక్క శ్రావణ్, పేర్కనరేష్,చిలుక శశికుమార్,ఈర్ల గోపిచంద్,కుక్క రాజు,కుక్క దేవయ్య,కుక్క లక్ష్మయ్య,కుక్క రామస్వామి,ఈర్ల సాయి ప్రసన్న,రామగళ్ల ధనశ్రీ,కుక్క జీవన్,ఈర్ల నికిత,కుక్క సౌమ్య,చిలుక మల్లిక,ఇరుగురాల సుమలత,బొంకూరి నిర్మల,కుక్క విజయ,తుంగపిండి సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేనలో జోరుగా చేరికలు




మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం) తెలంగాణ రక్షణ సేనలో చేరికల పర్వం కొనసాగుతోంది. మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో పలువురు యువకులు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి డాక్టర్ రఘు ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిన్న మెట్‌పల్లి యూత్ అధ్యక్షుడు చిలువేరి నితిన్, కోరుట్ల 16వ వార్డు యూత్ నాయకులు కొండా బృహదేశ్వర్, మైస నరేందర్, శృంగారపు రాము, పసుల పవన్, బెజ్జరపు మణికంఠతో పాటు పలువురు యువత పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, యువత సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.పార్టీ నాయకులు అజార్ భాయ్, సుఖేందర్ గౌడ్, లింగాపెల్లి సంజీవ్, రాజన్న, నాని, ప్రశాంత్ ముఖీమ్, తోట శ్రీనివాస్, గంగాధర్, వెంకటేష్, ప్రణీత్, నాగరాజు, నారాయణ, ప్రణయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-563 భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం) జాతీయ రహదారి ఎన్‌హెచ్-563 విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. కోరుట్ల (101), తాటిపల్లి (85), చల్‌గల్ (4) గ్రామాలకు చెందిన మొత్తం 189 మంది అవార్డుదారుల పరిహారానికి సంబంధించిన కేసులను విచారణకు తీసుకున్నారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. విచారణలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి భూసేకరణ అంశాలపై వివరాలు అందించారు. బాధిత రైతుల అభ్యర్థనలు, భూ రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.




ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, కలెక్టరేట్ జీ-సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, న్యాయవాదులు, భూసేకరణ బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రఘును కలిసిన సీపీఐ నేతలు



మెట్‌పల్లిటౌన్ ప్రతినిధి ఆగస్టు5 (ప్రజాకలం) కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుంచి 14 వరకు నిర్వహించనున్న పాదయాత్రలు, అలాగే సెప్టెంబర్ 1న చేపట్టనున్న "ఛలో ఢిల్లీ" కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని సీపీఐ నాయకులు తెలంగాణ రక్షణ సమితి కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ రఘును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని, సార్వత్రిక విద్య, ఆరోగ్య సేవలను అందుబాటులోకి తేవాలని, మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని, రైతులపంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కార్మిక హక్కులను పరిరక్షించాలని, బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలను అరికట్టాలని కోరుతూ చేపడుతున్న ఉద్యమాలకు తెలంగాణ రక్షణ సమితి మద్దతు ఇవ్వాలని డాక్టర్ రఘును విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం,బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు, బీడీ కార్మిక సంఘం నాయకురాలు యెన్నం రాధ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సీపీఐ మెట్‌పల్లి టౌన్ కార్యదర్శి ఎండీ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మానగర్ కాలనీ ప్లాట్లను స్థానిక ఇబ్రహీంపట్నం నివాసులకే కేటాయించాలి...

### - తహశీల్దార్‌ను కోరిన గ్రామస్తులు...

ఇబ్రహీంపట్నం ఆగస్టు0 5 (ప్రజా కలం ప్రతినిధి )

ఇబ్రహీంపట్నంధర్మానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్లాట్లను కేవలం స్థానిక ఇబ్రహీంపట్నం నివాసులకు మాత్రమే కేటాయించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం గ్రామ నివాసులు తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నివాసులు మాట్లాడుతూ... గ్రామంలో సొంత నివాస స్థలాలు లేక అనేక పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ధర్మానగర్ కాలనీలోని ప్రభుత్వ భూమి ప్లాట్లను బయటి వ్యక్తులకు కేటాయిస్తే స్థానికులకు తీరనిఅన్యాయంజరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున అధికారులు స్పందించి ప్లాట్ల కేటాయింపులో స్థానిక ఇబ్రహీంపట్నం నివాసులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన స్థానికులకు మాత్రమే స్థలాలు దక్కేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ అభ్యర్థనను పరిశీలించి వెంటనే తగిన ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు కంతిరమేష్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు. బైండ్ల శ్రీకాంత్ మహమ్మద్. అజరుద్దీన్. తలారి నవీన్. పరుశురాం. దినేష్. కనుక జగన్. హరీష్. సాగర్. తిరుపతి. ప్రవీణ్. మారుతి. నిఖిల్. ఉదయ్ తహశీల్దార్‌ను కోరారు.



## ముస్లింపురా అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం)

ముస్లింపురా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యతపై గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత ముఖ్యమని, తొలి పాలు (ముర్రుపాలు) శిశువుకు సహజసిద్ధమైన వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయని వివరించారు. శిశువుకు తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఇతర ఆహార పదార్థాలు లేదా పానీయాలు ఇవ్వకూడదని సూచించారు. తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు మేధో వికాసానికి దోహదపడతాయని తెలిపారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గే అవకాశముందని వివరించారు. ఆరు నెలల అనంతరం అనుబంధ ఆహారం ప్రారంభించి, రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ మీనా సుఖేందర్ గౌడ్, అంగన్‌వాడీ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్‌వాడీ టీచర్ సంగీత, ఏఎన్ఎం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి పూజలు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాకలం) పట్టణ గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘ సభ్యులు సంప్రదాయ గుల్లెండ్లతో ఊరేగింపుగా బయలుదేరి, ఊరి పోచమ్మ తల్లి చావడి వద్ద భూమాత అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి బోనం, బెల్లపు అన్నంతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం మొదటి బుధవారం గంగపుత్ర సంఘ సభ్యులు గుల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి మహాలక్ష్మి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పద్రే శంకర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఆర్మూర్ నరేందర్, మాన్నాల చిన్నయ్య, పర్మి నరసయ్య, ఆర్మూర్ రాజేష్, పారుపల్లి శంకర్, పారుపల్లి కిషన్, పారుపల్లి రమేష్, నాగయ్య, దీపక్, బొబ్బిలి శ్రీనివాస్, లోకేష్, రవి, పోచయ్య, రాజేశ్వర్, వాల్‌గోట్ సాయిలుతో పాటు గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

గొల్లపల్లి ఆగస్టు 05 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం రంగదాముని పల్లి గ్రామంలో ఉద్యానవనశాఖ విస్తరణ అధికారి వంశీ గ్రామానికి చెందిన గడ్డం తిరుపతి రెడ్డి సాగు చేస్తున్న ఎకరం చామంతి తోటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఉద్యానవన పంటల సాగు, పూల సాగు, కూరగాయలు,



ఆయిల్ పామ్ సాగు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఆధునిక పద్ధతులు, కూరగాయల సాగు, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందించారు. ఉద్యాన శాఖ తరపున పండ్లు, పూలు, కూరగాయలు సాగు చేసే రైతులకు వివిధ రకాల సబ్సిడీలుఅందుబాటులో ఉన్నాయనిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్ల అఖిల అనిల్, ఏఈ ఓ గంగాధర్, రైతులు స్వామి రెడ్డి, ముస్కు కమలకర్ రెడ్డి బండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థంభంపల్లి "కట్ట" పై గల తుమ్మ చెట్ల తొలగింపు..

### తుమ్మ చెట్ల తొలగింపుకు రూ.5 లక్షల నిధులు మంజూరు

### ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

వెల్గటూర్, ఆగస్టు 5, ప్రజాకలం ప్రతినిధి :

జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని స్థంభంపల్లి గ్రామం పరిధిలో గల చెరువు కట్ట పై గల తుమ్మ చెట్లను సర్పంచ్ భూపెల్లి రాజయ్య, ఉపసర్పంచ్ యాగండ్ల గంగరాజంలు బుధవారం ప్రొక్లైన్ సహాయంతో తొలగించారు. కాగా ఈ కార్యక్రమం కట్ట పై గల తుమ్మ చెట్లన్నింటిని తొలగించేంత వరకు కొనసాగుతుంది. కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఇక్కడి చెరువు పూర్తిగా నిండి, పై నుంచి వస్తున్న వరద నీళ్లతో కట్ట తెగిపోయేంత ప్రమాద స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో చెరువును పరిశీలించడానికి వచ్చిన



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి చెరువు కట్ట పై గల తుమ్మ చెట్లను తొలగించేందుకు కోసం రూ. 5లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ మేరకు సర్పంచ్ భూపెల్లి రాజయ్య, ఉపసర్పంచ్ యాగండ్ల గంగరాజంలు ప్రొక్లైన్ తెప్పించి చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా ఈ చెరువు స్థంభంపల్లి మరియు వెంకటాపూర్, బీరుసాని గ్రామాల మధ్య ఉంది. చెరువు కట్ట కింది భాగంలో నుంచి రహదారి లేని సమయంలో, ఈ చెరువు కట్ట పై నుంచే వెంకటాపూర్, బీరుసాని గ్రామాల ప్రజలు వారి గ్రామాలకు నడుచు కుంటూ వెళ్లేవారు. ప్రస్తుతం తుమ్మ చెట్లు మొలకెత్తడం మూలంగా ఈ రహదారి పూర్తిగా నిరుపయోగంగా మారింది. చెరువు కట్ట పై గల తుమ్మ చెట్లను తొలగించేందుకోసం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకొని నిధులను మంజూరు చేయించడం పట్ల చెరువు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ బిల్లకూరి తిరుపతి, నాయకులు హరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపాలిట కల్పతరువు ఆయిల్ పామ్ సాగు

### - ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి,ఆగస్టు 05;(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఆయిల్ పామ్ సాగు రైతులపాలిట బంగారు బాటగా మారుతోందని,తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలికంగా స్థిరమైన రాబడినిచ్చే ఈ పంటను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం తుర్కలామద్దికుంట గ్రామానికి చెందిన ఆయిల్ పామ్ రైతు కీర్తి శ్రీనివాస్ తన తోటలో బుధవారం మొదటి కోతను విజయవంతంగా నిర్వహించగా,జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు అంచనాలను మించిన దిగుబడులు మంచి ఆదాయం లభిస్తుండటంతో అన్నదాతల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా అందిస్తున్న ప్రోత్సాహకాలు,రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ,రైతులు వర్షపాతాన్ని మాత్రమే నమ్ముకుని అధిక నీటిని కోరే వరి సాగుకు బదులుగా భవిష్యత్తులో స్థిరమైన రాబడినిచ్చే ఆయిల్‌పామ్ వైపు మళ్లాలని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల వాతావరణాలను తట్టుకునే ఈ తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు,పప్పుధాన్యాలు,మొక్కజొన్న, పత్తిని సాగు చేయడం ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని,



ముఖ్యంగా జిల్లా పరిపాలన ఒంటరి మహిళా రైతులకు సాగు ఖర్చులు భరిస్తూ సబ్సిడీలతో అండగా నిలుస్తోందని ఆయన వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో టన్ను ఆయిల్‌పామ్ గెలల ధర రూ.23,488 ఉండగా,నాలుగో సంవత్సరం నుంచి మొదలయ్యే దిగుబడి కాలక్రమేణా ఎకరాకు 10–12 టన్నుల వరకు పెరిగి, ఏడాదికి రూ.1.80 లక్షల నుంచి రూ.2.00 లక్షల వరకు,నెలకు రూ.15వేల నుంచి రూ.20వేల నికర ఆదాయం సమకూరుస్తుందని,రైతులు ఎలాంటి సందేహాలు లేకుండా దీర్ఘకాలిక లాభాలనుచ్చే ఈ సాగును చేపట్టాలని సూచించారు. తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ కేషు కల్యాంకర్, హెచ్ఈవో రాము,ఫీల్డ్ సిబ్బంది,స్థానిక రైతులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఈ సాగు విశేషాలను అందరికీ వివరించారు.

## నాణ్యతకు పట్టుగొమ్మగా ఆదర్శ ఆటోమోటివ్స్

### - టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు,ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్

### - టీఎన్జీఓ అధ్యక్షుడు శంకర్ చేతుల మీదుగా వాహన లాంచ్




పెద్దపల్లి,ఆగస్టు 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఆదర్శ ఆటోమోటివ్స్ వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొంటూ అత్యుత్తమ నాణ్యమైన సేవలతో ముందంజలో ఉండటం అభినందనీయమని టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు,ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ కొనియాడారు. పెద్దపల్లి కలెక్టరేట్ సమీపంలోని ఆదర్శ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మారుతి సుజుకి అరేనా నూతన బ్రెజ్జా వాహనాన్ని టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు,ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన ఈ నూతన వాహనాన్ని మార్కెట్లోకి విడుదల చేశారు. జిల్లాలో మారుతి సుజుకి అరేనా నూతన బ్రెజ్జా వాహనాన్ని ఆవిష్కరించడం ఆనందదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ ఆటోమోటివ్స్ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన వాహనాలు,పారదర్శక సేవలు అందించడమే తమ ధ్యేయమని పేర్కొనగా,సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ గౌడ్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికత,అత్యున్నత భద్రతా ప్రమాణాలతో బ్రెజ్జా వాహనం వినియోగదారుల అంచనాలను పూర్తిగా అందుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మధు, సేల్స్ మేనేజర్ భరత్ కుమార్,టీఎన్జీఓ సంఘ బాధ్యులు కొమురయ్య, శ్రీనివాస్,ప్రవీణ్,గంగా రెడ్డి,రమేష్,నిశాంత్ రావు,కార్యవర్గ సభ్యులు ప్రేమ్ సాగర్,రవి,యు.శ్రీనివాన్,అఖిల్, శ్యామ్,చంద్రశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఆలయాల జోలికి వస్తే సహించేది లేదు

### - మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

### శివాలయంలో మైకుల తొలగింపుపై దుమారం -కాంగ్రెస్ కౌన్సిలర్ తీరును ఖండించిన బీజేపీ

పెద్దపల్లి,ఆగస్టు05(ప్రజాకలం జిల్లా జిల్లాప్రతినిధి)

కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా హిందువుల ఆలయాల పట్ల స్థానిక కౌన్సిలర్ వ్యవహరిస్తున్న తీరు ఆమోదయోగ్యం కాదని,హిందూఆలయాల జోలికి వస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో గల అత్యంత పురాతనమైన శివాలయంలో నిత్యం శివనామస్మరణ చేసే మైకులను తొలగించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్లిం కౌన్సిలర్ అస్లాం పర్వేజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అస్లాం ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆలయ నిర్వహకుల పట్ల వ్యవహరించిన తీరును గుజ్జుల తప్పుబట్టారు. ముస్లీములకు పోలీసులు భయపడి,వారికి కొమ్ముకాయడం సిగ్గుచేటన్నారు. అనాధిగా ఉదయం సమయలో సుప్రభాతం,భక్తిపాటలు,శివనామ స్మరణ జరుగుతోందని తెలిపిన ఆయన,ఉద్దేశ్యపూర్వకంగానే కాంగ్రెస్ కౌన్సిలర్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మజీదుల నుండి రోజుకు ఐదుసార్లు మైక్‌లలో శబ్దాలు వచ్చినప్పుడు గుర్తుకురాని నిబంధనలు,కేవలం హిందూ దేవాలయంలో మైక్ మోగితేనే పోలీసులకు గుర్తుకొస్తాయా అని నిలదీశారు. ప్రజాప్రతినిధిగా శాంతియుత వాతావరణాన్ని కాపాడాల్సింది పోయి,ఇరువర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించడం క్షమించరాని నేరమన్నారు. పోలీసులు ఇలాంటి ఏకపక్ష,ముందస్తు ప్రణాళికతో ఇచ్చే ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోకూడదని సూచించారు. ఆలయ నిర్వహకులపై పెద్దపల్లి సబ్ ఇన్సుపెక్టర్



వ్యవహరించిన తీరు సరికాదని,దీనికి మూల్యం చెల్లించక తప్పదని స్పష్టం చేశారు. మత విద్వేషాలు రగిలించాలనే ఉద్దేశ్యంతో తప్పుడు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ముస్లిం కౌన్సిలరుపై ఆయా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. ఆలయంలో యథావిధిగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు,సుప్రభాతం,మంత్రోచ్ఛారణలు,భజనలు మైక్‌ల ద్వారా కొనసాగుతాయని తేల్చి చెప్పారు. హిందువుల ఓట్లతో గెలిచి సమాజంలో శాంతియుతంగా ఉంటున్న హిందువుల హక్కులనే భంగపరచాలని చూస్తే బీజేపీ ఊరుకోదని హెచ్చరించారు. శాంతియుతంగా ఉండే హిందువుల సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని హితవు పలికారు. అధికారులు కానీ,ఇతర నాయకులు కానీ ఆలయ సంప్రదాయాలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే పెద్దపల్లి వీధుల్లో బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పల్లె సదానందం,శిలావేరు ఓదెలు,భూషణవేణి శ్రీనివాస్ గౌడ్,జంగ చక్రధరరెడ్డి,పర్శ సమయ్య,మీస అర్జున్ రావు,ఠాకూర్ రాంసింగ్,శిలారపు పర్వతాలు,శనిగరపు రమేష్,గర్రెపల్లి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భరోసాగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు

### - కట్ర్యాలలో మృతుడు నక్క(మానుక) వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



జులై 05 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట, ఆగస్టు 5 (ప్రజాకలం ప్రతినిధి): వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన నక్క(మానుక) వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు బుధవారం గ్రామాన్ని సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుమారుడు నక్క(మానుక) కుమారస్వామి కుటుంబానికి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాణప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దామెర ప్రశాంత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు తీగల సునీత గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, మైనార్టీ నాయకుడు ఎం.డి. అక్బర్, శ్రీపాది సతీష్, వార్డు సభ్యులు కొండ్రాతి సునీత, ఇటికాల శ్రీలత, సుల్తాన్ మాధవి, భూక్యా పెద్ద శంకర్, భూక్యా చిన్న శంకర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల నాయకులు మరుపట్ల సాయికుమార్, తాటికాయాల కుమారస్వామి, ఎలికట్టె చిన్న రాజుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అవసరమైతే ఇదే వార్తను ఈనాడు శైలి లేదా ఫ్రంట్ పేజ్ బ్యానర్ స్టైల్లో కూడా రూపొందిస్తాను.

## జాతీయ ఓబిసి 11వ మహాసభను విజయ వంతం చేద్దాం

### - బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గల శ్రీధర్ పిలుపు



ధర్మారం, ఆగస్టు 5 : ( ప్రజా కలం ప్రతినిధి ) ఆగస్టు 7వ తేదీన ఓబీసీ మహాసభను విజయవంతం చేద్దామని దొగ్గలి శ్రీధర్ పిలుపునిచ్చారు. బెంగళూరు లో జరిగే బిసి రిజర్వేషన్ల అధ్యులు బీసీ లకు ఆరాధ్యులు బిపి మండల్ డే సందర్భంగా ఆగస్టు 7వ తేదీన అఖిల భారత జాతీయ ఓబిసి 11వ మహాసభను జ్ఞాన జ్యోతి ఆడిటోరియం లో వేదికగా చేసుకొని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ సాక్షిగా దేశవ్యాప్తంగా బీసీ ఉద్య మాన్ని విస్తరించుదామని వృత్తులు వేరైనా బీసీల మంతా ఒక్కటే అని మేమెంతో మాకంతా దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమ రాజకీయ నిర్మాణం చేప డదాం అనే నినాదంతో గల్లీ నుంచి గ్రామాల నుండి, మండలాల నుండి, జిల్లాల నుండి బిసి ఉద్యమ కారులు తరలి రావాలని 11వ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ పిలుపునిచ్చారు.

## గుల్లకోట గ్రామం లో పలు కుటుంబాల పరామర్శ

### –పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



ఎండపల్లి, ఆగస్టు 05 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని గుల్లకోట గ్రామం లో రాపోలు శ్రీనివాసరావు తండ్రి రాపోలు రామారావు అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే కలువాల గంగాధర్ రావు తల్లి కలువాల సత్యవతి మృతి చెందిన విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వెంట కోరుట్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మెట్పల్లి మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ పొట్ట సురేందర్, బీఆర్ఎస్ నాయకులు గట్ల అనంతస్వామి, సంకు రాకేష్, పాల్గొన్నట్లు ఎండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ తెలిపారు.

## అనాథలైన చిన్నారులకు సామాజిక సేవకుడు భోజేందర్ రెడ్డి ఆర్థిక సాయం

గొల్లపల్లి ఆగస్టు 05 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి మహేష్, గౌతమి దంపతులు తొమ్మిది నెలల వ్యవధిలోనే ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. 35 ఏళ్ల వయస్సు ఉన్న ఈ దంపతుల మరణంతో వారి ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారడం గ్రామస్థులను కలచివేసింది. వారికి హర్షిత (15), రిషి (13), రోహన్ (10) అనే ముగ్గురు సంతానం ఉన్నారు. ప్రస్తుతం చిన్నారుల సంరక్షణ బాధ్యతలను వారి అమ్మమ్మ చూసుకుంటున్నారు. వారికి ఉండేందుకు సొంత ఇల్లు కూడా



లేకపోవడంతో అమ్మమ్మతో కలిసి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు, ఎన్ఆర్ఐ ఎడమల భోజేందర్ రెడ్డి చిన్నారుల కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకుని చిన్నారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సాయంగా రూ.10 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారుల దయనీయ పరిస్థితిని అర్థం చేసుకుని గ్రామస్థులు, సేవా సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వారి విద్య, పోషణ, నివాసం కోసం తోచిన విధంగా సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకరాపేట గ్రామ ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, అవారి చందు, సామాజిక సేవకులు చౌటపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత భారతే ధ్యేయం

### – కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్

### – వైద్య శాఖ వారి ఉచిత టీబీ నిర్ధారణ ఎక్స్–రే శిబిరం

పెద్దపల్లి,ఆగస్టు 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) టీబీ రహిత పెద్దపల్లి సాధనే లక్ష్యంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత ఎక్స్–రే క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకోవచ్చు.అని 12వ వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్ పేర్కొన్నారు. దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చడమే ధ్యేయంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో బుధవారం ఒక ప్రత్యేక ఉచిత ఎక్స్–రే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాంపును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి,జిల్లా క్షయ నిర్మూలన అధికారి సంయుక్త ఆధ్వర్యంలో రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హెచ్.డబ్ల్యుసి పెద్దపల్లి–3 మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఈ క్యాంపును ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక దగ్గు,జ్వరం,ఇతర టీబీ అనుమానిత లక్షణాలతో బాధపడుతున్న స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి తరలివచ్చారు. వైద్య సిబ్బంది వారి వివరాలను నమోదు చేసుకుని,ఎలాంటి ఖర్చు లేకుండా పూర్తిగా ఉచితంగా ఎక్స్–రే పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరాన్నిలో పి. హెచ్.ఎన్ మెరిసి ప్రమోద,ఎం.ఎల్.హెచ్.పి మమత,ఎ.ఎన్.ఎం నిర్మల,ఆశా కార్యకర్తలు మమత,పద్మ తదితరులు తమ వంతు బాధ్యతగా శ్రమించి,ప్రతి ఇంటికీ సమాచారం అందిస్తూ క్యాంపు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.



# డాక్టర్స్ కాలనీలో డెంగ్యూపై ప్రత్యేక దృష్టి

**ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించిన డీఎంహెచ్‌వో డా. బి. రాజారెడ్డి**
**దేశాయిపేట, చింతల్ యూపీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ**
**జ్వర సర్వే, ఫాగింగ్, యాంటీ లార్వల్ చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం**




ఆగస్టు 5 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ )

వరంగల్ నగరంలోని 2వ డాక్టర్స్ కాలనీలో డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదైన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేయడంతో పాటు డెంగ్యూ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.అనంతరం శిబిరాన్ని సందర్శించిన డీఎంహెచ్‌వో డా. బి. రాజారెడ్డి పరిస్థితిని సమీక్షించారు. పరిసర ప్రాంతాల్లో జ్వర సర్వేను వేగవంతం చేసి ప్రతి ఇంటిని సందర్శించాలని, జ్వర లక్షణాలు ఉన్నవారిని వెంటనే గుర్తించి పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దోమల నివారణకు యాంటీ లార్వల్ చర్యలు, ఫాగింగ్ చేపట్టడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. తదనంతరం దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో ఇమ్యునైజేషన్ సెషన్‌ను పరిశీలించి టీకాల నిర్వహణ, లబ్ధిదారుల నమోదు, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాల నివారణకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, జ్వరాలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం చింతల్ యూపీహెచ్‌సీని సందర్శించిన డా. బి. రాజారెడ్డి రికార్డులను తనిఖీ చేసి డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను సమీక్షించారు. వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో దేశాయిపేట వైద్యాధికారి డా. భరత్ కుమార్, చింతల్ వైద్యాధికారి దిలీప్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ కె. కుమారస్వామి, హెచ్‌ఈఓ సదానందం, జీహెచ్‌ఎంసీ హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధూకర్, సీఓ కోర్నెల్ తదితరులు పాల్గొన్నారు.అవసరమైతే ఇదే వార్తను ఈనాడు, సాక్షి, లేదా ప్రజాకలం శైలిలో కూడా రూపొందించగలను.

# తాత్కాలిక పారిశుధ్య సిబ్బందికి తొలి నెల జీతాల చెక్కులు

**వర్ధన్నపేటలో 8 మంది సిబ్బందికి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు చేతుల మీదుగా అందజేత - పరిశుభ్రమైన పట్టణమే లక్ష్యమని వెల్లడి**

ఆగస్టు 5 ప్రజాకలం ప్రతినిధి::(వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బంది కొరతను అధిగమించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక ప్రాతిపదికన కొత్తగా నియమితులైన 8 మంది పారిశుధ్య కార్మికులకు తొలి నెల జీతాల చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని, పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ కొత్తగా నియమితులైన సిబ్బంది సేవలను సమర్థవంతంగా వినియోగించుకుని పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్వహణను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. పట్టణ పరిశుభ్రతలో ప్రజలు కూడా భాగస్వాములై మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, మాలోతు దేవేందర్, తిరుపెల్లి వాణి,



మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్, నాయకులు నేతావత్ రాజేందర్, తిరుపెల్లి కుమారస్వామి, కిమా నాయక్, బక్కతట్ల రాజ్ యాదవ్, బింకినేని వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న, ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బీడి రాజి రెడ్డి, పాలకుర్తి శ్రీకాంత్, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చదువే జీవితానికి అసలైన బలం

**- వర్ధన్నపేట ఎస్టీ బాలికల వసతి గృహంలో 'స్ఫూర్తి' అవగాహన కార్యక్రమం.**
**- మంచి అలవాట్లు, క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అధికారుల పిలుపు.**

ఆగస్టు 05 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేది చదువుతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, నైతిక విలువలేనని అధికారులు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద దేవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'స్ఫూర్తి' అవగాహన కార్యక్రమం విద్యార్థినుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ సీఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే మంచి అలవాట్లు అలవరచుకుంటే జీవితాంతం అవే విజయానికి బాటలు వేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవ భావంతో మెలగడం ప్రతి విద్యార్థి తొలి బాధ్యత అని పేర్కొన్నారు. ఇతరులను కించపరచే ధోరణిని విడిచిపెట్టి పరస్పర సహకారం, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. చదువే జీవితానికి శాశ్వత సంపద అని పేర్కొంటూ, విద్య ఒక్కటే వ్యక్తిని ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లగల శక్తి అని వివరించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని విద్యార్థినులకు సూచించారు.సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదగాలంటే మంచి నడవడిక, క్రమశిక్షణ, నిజాయితీ, పరస్పర గౌరవం, సేవా దృక్పథం వంటి విలువలను జీవితంలో భాగం చేసుకోవాలని అధికారులు వివరించారు. ప్రతి విద్యార్థిని తనలోని ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను



పూర్తిగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.అలాగే 'స్ఫూర్తి' వంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తాయని, నవ సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం అనంతరం విద్యార్థినులతో అధికారులు ముఖాముఖి నిర్వహించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని మంచి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అంశాలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థి నీళ్లకి నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని స్వయంగా పరిశీలించి వారితో కూర్చొని భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద దేవి, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, ఆర్డీఓ సుమతి, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, ఆర్ఐ భరత్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద కుటుంబాలకి ప్రాధాన్యత ఇవ్వాలి

**డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటించాలి**

మహబూబ్ నగర్ ప్రజాకలం : డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటించి నిజమైన అర్హులైన పేద కుటుంబాలకే ప్రాధాన్యం ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ ఎం.డి., కార్యదర్శి,ఎల్ నినో పై ప్రభుత్వం జిల్లా కు నియమించిన ప్రత్యేక అధికారి వి.పి. గౌతం ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఖాళీగా ఉంచకుండా వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని, రెండు పథకాల లబ్ధిదారుల జాబితాలను కృత్రిమ మేధ సాయంతో



సరిపోల్చి ఒకే వ్యక్తికి రెండు పథకాల ప్రయోజనం అందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గృహనిర్మాణ, రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్, రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఇప్పటికీ పంపిణీ చేయకుండా పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను, ఇప్పటికే గుర్తించిన డబుల్ బెడ్రూం అర్హుల జాబితాను 360 డిగ్రీ డాటా తో పరిశీలించి అనర్హులను తొలగించి అర్హులకు కేటాయించాలని గౌతమ్ సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఇతర తక్కువ వేతనాలతో పనిచేసే ప్రభుత్వ సేవల సిబ్బందిని కేవలం ఉద్యోగం ఆధారంగా అనర్హులుగా ప్రకటించరాదని, వారి కుటుంబ పరిస్థితులు, ఆదాయం, ఆస్తులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి తిరస్కరణకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని ఆదేశించారు.నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఎక్కువకాలం ఖాళీగా ఉంచితే ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటూ,వెంటనే లబ్ధిదారులకు కేటాయించి విద్యుత్, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. కేటాయించిన ఇళ్లలో నివసించకుండా తాళాలు వేసి వేరే ప్రాంతాల్లో ఉంటున్న వారి వివరాలను పరిశీలించి అవసరమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా వినియోగంలో లేని ఇళ్లను తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులకు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాలను కృత్రిమ మేధ ద్వారా సరిపోల్చాలని సూచించారు ఆధార్ నంబర్ లేకున్నా పేర్ల ఆధారంగా కూడా వివరాలను పోల్చి ఒకే వ్యక్తి రెండు జాబితాల్లో ఉన్నారా అనే విషయాన్ని గుర్తించాలని, సాంకేతికంగా ధృవీకరణ పూర్తైన తర్వాత నిర్భయంగా ఇళ్ల కేటాయింపు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమీక్షలో భాగంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల పరిధిలో పూర్తయిన, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు పంపిణీ చేసిన ఇళ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ గృహాల రెండో దశ అమలుపై సమీక్షిస్తూ గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తప్పనిసరిగా తొలి ప్రాధాన్యం ఇవ్వాలని గౌతమ్ స్పష్టం చేశారు. రాజకీయాలు లేదా ఇతర అంశాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హుల ఎంపిక జరగాలని సూచించారు. కొత్త ఇళ్లు, రూఫ్ రీప్లేస్‌మెంట్‌కు అర్హులైన వారి వివరాలను ఒకే సమగ్ర ప్రతిపాదనగా సిద్ధం చేయాలని ఆదేశించారు.రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన, గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. గోడలు బాగుండి పైకప్పు మాత్రమే దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. గుడిసెల్లో నివసించే వారికి ఇళ్లు మంజూరైన తర్వాత నిర్మాణం పూర్తయ్యే వరకు ఇంజినీర్లు, అధికారులు బాధ్యతగా పర్యవేక్షించి అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని ఆదేశించారు.జడ్చర్లలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలపై కూడా గౌతమ్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. కాంట్రాక్టర్‌కు ఇప్పటివరకు చేసిన చెల్లింపులు, పెండింగ్ బకాయిలు, మిగిలిన పనుల విలువపై పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. అవసరమైతే పాత కాంట్రాక్టును రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అదనపు చెల్లింపులు జరిగి ఉంటే వాటిని రికవరీ చేసే చర్యలు చేపట్టాలని సూచించారుఅంతకుముందు గౌతమ్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఏనుగొండలోని మౌలాలి గుట్టలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ గృహాలను సందర్శించి లబ్ధిదారుల నివాసం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యక్షంగా ఆరా తీశారు.

# ఐనవోలు మండల సర్వసభ్య సమావేశానికి నిరసన సెగ

**- ఎమ్మెల్యే నాగరాజు వ్యవహార శైలికి నిరసనగా సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం**
**- నాగరాజు కాంగ్రెస్ సర్పంచులకు మాత్రమే ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు**
**- ఎమ్మెల్యే నాగరాజు నిరంకుశ వైఖరి మానుకోవాలి**
**- బీఆర్ఎస్, బీజేపీ, ఇండిపెండెంట్ సర్పంచుల ఆందోళన**
**- అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్ష జరుగుతోందని ఆరోపణ**



ఐనవోలు, ఆగస్టు 5 (ప్రజా కలం ప్రతినిధి):

ఐనవోలు మండలంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని బీఆర్ఎస్, బీజేపీ, ఇండిపెండెంట్ సర్పంచులు బహిష్కరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యవహార శైలికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. బహిష్కరణలో భాగంగా ఐనవోలు, పున్నేల్, కొండపర్తి, పంతిని, ఒంటిమామిడిపల్లి, కక్కిరాలపల్లి గ్రామాల సర్పంచులు సమావేశానికి హాజరుకాలేదు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గడ్డం రఘువంశీ గౌడ్ మాట్లాడుతూ, వర్ధన్నపేట ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచులపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి నిధులను కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచుల గ్రామాలకే కేటాయిస్తూ, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అలాగే ప్రభుత్వ అధికారులు కూడా ప్రజాప్రతినిధుల మధ్య సమానత్వం పాటించకుండా, ప్రోటోకాల్‌ను విస్మరించి ఎమ్మెల్యే కనుసన్నల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు. అన్ని గ్రామాలకు సమానంగా అభివృద్ధి నిధులు కేటాయించి, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు కూడా తగిన గౌరవం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచులు ఉస్మాన్ అలీ, కాంజర్ల అశోక్ రావు, శ్రీరామ్ భూపాల్, గుండేటి ఏలీయా, ఆడెపు స్రవంతి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ టి. వెంకటస్వామి.

(వరంగల్/ పర్వతగిరి) ఆగస్టు 05, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు స్పెషల్ ఆఫీసర్ గా మండల రెవెన్యూ అధికారి టి. వెంకటస్వామి సందర్శించడం జరిగింది. పాఠశాలలోని వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, టాయిలెట్స్, గ్రౌండ్, డార్మెటరీస్, క్లాస్ రూమ్స్ అన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు స్ఫూర్తి ప్రోగ్రాం గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని విద్యతోనే ఏదైనా సాధించవచ్చు అని, సమాజంలో మంచి గౌరవం పొందవచ్చని జీవితంలో మంచిగా స్థిరపడాలని సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాల పట్ల మానసిక ఒత్తిళ్లకు గురికాకూడదని మంచి వాళ్లతో స్నేహం చేయడం




మంచిదని లేకపోతే జరిగే పరిణామాల గురించి ఉదాహరణతో వివరించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

# ఒంటిమామిడిపల్లిలో గొర్రెలు, మేకలకు సొల్లు టీకాల కార్యక్రమం

**నట్టల మందు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరిన**
**జీఎంపీఎస్ మండల కార్యదర్శి చిన్నరాజు యాదవ్**



ఐనవోలు, ఆగస్టు 5 (ప్రజా కలం ప్రతినిధి): హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో బుధవారం గొర్రెలు, మేకలకు సొల్లు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని వెటర్నరీ వైద్యుడు డాక్టర్ గిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎంపీఎస్ (గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం) మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు యాదవ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా గొర్రెలు, మేకలకు అవసరమైన నట్టల మందును కూడా త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని వెటర్నరీ అధికారులను కోరారు. అలాగే ప్రభుత్వ పశువైద్యశాలలో అటెండర్‌ను నియమించి పశుపాలకులకు మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దద్దు మల్లయ్య, రాజారపు రమేష్, రాజారపు సమ్మయ్య, రాజారపు రాంచంద్రు, డాక్టర్ ఎల్లం ఎల్లేశం తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని పలువురు పశుపాలకులు తమ గొర్రెలు, మేకలకు టీకాలు వేయించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కల్లెడలో ఘోరం: మాజీ సర్పంచ్ భర్తపై చెప్పుతో

# దాడి చేసిన ఉప సర్పంచ్ కొమురయ్య

(వరంగల్/పర్వతగిరి) ఆగస్టు 05, ప్రజాకలం ప్రతినిధి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. పంచాయతీ పేరుతో పిలిపించి, ఒక ప్రణాళిక ప్రకారం మాజీ సర్పంచ్ భర్త పరమేశ్వరరావుపై ఉప సర్పంచ్ కొత్తూరు కొమురయ్య చెప్పుతో దాడికి తెగబడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.

**పంచాయతీ సాక్షిగా అరాచకం...**గ్రామ సమస్యలపై చర్చించేందుకు పరమేశ్వరరావును పంచాయతీకి పిలిపించారు. అందరూ చూస్తుండగానే ఉప సర్పంచ్ కొత్తూరు కొమురయ్య ఒక్కసారిగా రెచ్చిపోయి పరమేశ్వరరావును తీవ్రంగా అవమానించడమే కాకుండా, చెప్పుతో దాడి చేశారు. ఈ దారుణ ఘటన జరుగుతున్న సమయంలో ప్రస్తుత సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు దండపెల్లి సైదులు,సంపెల్లి వెంకన్న, ఎర్రబెల్లి వెంకట్రావు, వార్డు సభ్యులు చిరుత విజయ్, రాజు అక్కడే ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారు.

**వెనుక ఉండి నడిపించిన 'పెద్ద మనిషి'?**

ఉప సర్పంచ్ కొమురయ్య చేసిన ఈ దాడి వెనుక గ్రామానికి చెందిన ఒక ప్రముఖ వ్యక్తి హస్తం ఉన్నట్లు బలంగా వినిపిస్తోంది. సదరు పెద్ద మనిషి అండచూసుకునే కొమురయ్య ఈ ఘాతుకానికి ఒడిగట్టాడని బాధితుడు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఈ పెద్ద మనిషి గ్రామంలో అనేక అరాచకాలకు, దాడులకు పాల్పడ్డారని, ఎదురు తిరిగిన వారిపై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**మనస్తాపంలో బాధితుడు.. త్వరలోనే నిజాలు బయటకు!**

నలుగురిలో తనకు జరిగిన ఘోర అవమానానికి మాజీ సర్పంచ్ భర్త పరమేశ్వరరావు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సేవా కార్యక్రమాల పేరుతో గ్రామంలో దోపిడీలు, భూ కబ్జాలకు పాల్పడుతున్న బడా బాబులు, వారి చెంచాల అసలు రంగును త్వరలోనే కల్లెడ, పర్వతగిరి మండల ప్రజల ముందు ఉంచుతామని ఆయన ఆవేదనతో హెచ్చరించారు. ఈ అరాచకాలపై ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్టు

పెద్దపల్లి,ఆగస్టు 05:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా మండలం మడక గ్రామంలో సంచలనం సృష్టించిన వృద్ధుడి దారుణ హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. సొంత తండ్రిని ఆస్తి కోసం కిరాతకంగా హతమార్చిన చిన్న కుమారుడిని పొత్కపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం..మద్యం, జూదం వంటి దురలవాట్లకు బానిసైన చిన్న కుమారుడు మైకల బాబురావు (36) తన జల్సాల కోసం,పించన్ డబ్బులు వైద్య ఖర్చులకు అయిపోవడంతో పాటు కుటుంబ ఆస్తిని కాజేసే దుర్బుద్ధితో ఇంటి ముందు స్నానం చేస్తున్న తండ్రిపై పెద్ద బండరాయితో బాది కిరాతకంగా




హతమార్చాడు.

మృతుడి పెద్ద కుమార్తె సరోజన ఫిర్యాదుతో పొత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా,సీఐ పి. రంజిత్ రావు దర్యాప్తు చేపట్టారు. హత్య అనంతరం పోలీసుల నుంచి తప్పించుకునేందుకు చేతి మణికట్టు కోసుకుని ఆసుపత్రిలో నాటకమాడిన నిందితుడు బాబురావు,డిశ్చార్జ్ అయ్యాక బుధవారం మడక బస్ స్టాప్ వద్దకు రాగా పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు.ఈ కేసును త్వరగా చేధించిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

## వడ్గావ్ గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



తానూర్, ఆగస్టు 05(ప్రజా కలం): మండల పరిధిలోని వడ్గావ్ గ్రామంలో బుధవారం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కదం సుమన్ బాయి – గోవింద్ రావు పటేల్ మాట్లాడుతూ.. గ్రామంలో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు, నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కావడం పట్ల గ్రామస్తులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు,ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కు సహకారించిన కరెంట్ ఏఈ, జెఎల్ఎం కు ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో జెఎల్ఎం తిరుపతి, వివిధ వార్డుల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ ఆగస్టు 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) రీ సర్వే నిర్వహణ ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

బుధవారం సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన వ్యవసాయ భూముల్లో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు.ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టింది అన్నారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని తెలిపారు. రీ సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా రైతులు అందుబాటులో ఉండాలని చెప్పారు. రీ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సంబంధిత అధికారుల బృందం తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామానికి సంబంధించి భూముల వివరాలు, చేపట్టిన సర్వే వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన రైతు భూమి రీ సర్వే ప్రక్రియను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. ఎకరం భూమి సర్వే చేయడానికి సుమారు ఎంత సమయం అవసరం అవుతుంది అనే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను మొత్తం పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్ నరసింహమూర్తి, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ సాగర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఎంఈఓ నరేందర్




తానూర్, ఆగస్టు 5(ప్రజా కలం): ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్, ఎంఈఓ నరేందర్ మంగళవారం పరిశీలించారు,లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమన్ బాయి – గోవింద్ రావు పటేల్, పంచాయతీ కార్యదర్శి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వి.బి.జి.–రాంజీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డికి వినతిపత్రం



నాగర్ కర్నూల్, ఆగస్టు 5(ప్రజా కలం)నాగర్‌కర్నూల్ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో వి.బి.జి.–రాంజీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సమస్యపై వెంటనే స్పందిస్తూ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో మాట్లాడి, అధికారికంగా లేఖ అందజేసి ఉద్యోగుల సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ నల్లగంటి బాలయ్య, చంద్రశేఖర్, చంద్ర, సిద్ధార్థ, క్రాంతి కుమార్, రాజేష్ కుమార్, జీవన్ ప్రకాష్, శ్రీనివాసులు, ఇసాక్, మల్లికార్జున్, మహేందర్, మంజుల, మానస, లక్ష్మి, వెంకటేష్తో పాటు ఐదు మండలాలకు చెందిన వి.బి.జి.–రాంజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బోరిగాం బడిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.10వేల విరాళమిచ్చిన ఉప సర్పంచ్



తానూర్,ఆగస్టు 05(ప్రజా కలం):: మండలంలోని బోరిగాం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భద్రతే ధ్యేయంగా గ్రామ ఉప సర్పంచ్ సీహెచ్ సుధాకర్ ఉదారత చాటుకున్నారు. పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు గాను బుధవారం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్కు అందజేశారు. పిల్లల రక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముందుకు వచ్చిన ఉప సర్పంచ్ సుధాకర్ను గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# మల్దకల్ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### - సర్పంచ్ చిట్టెమ్మ, సీడీపీఓ ఆకాశదీప్తి



ప్రజా కలం ఆగస్టు 5 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక హెల్త్ సబ్‌సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ , ఐసీడీఎస్ సీడీపీఓ ఆకాశదీప్తి ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఆకాశదీప్తి మాట్లాడుతూ....శిశువు జన్మించిన వెంటనే అందించే ముర్రుపాలు బిడ్డకు మొదటి రక్షణ కవచంలా పనిచేస్తాయని, ఇందులో రోగనిరోధక శక్తులు అత్యధికంగా ఉంటాయని తెలిపారు. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు, ముఖ్యంగా మెదడు అభివృద్ధికి కనీసం రెండేళ్ల వరకు తల్లిపాలు అందించడం ఎంతో అవసరమన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు పోషకాలతో కూడిన అనుబంధ ఆహారాన్ని తప్పనిసరిగా ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ చిట్టెమ్మ మాట్లాడుతూ.. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ వాసంతి, హెల్త్ సూపర్వైజర్ పుష్పలత , ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామానికి చెందిన తల్లులు, గర్భిణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీపై వైకాపా చేస్తున్న ఆరోపణలు సరికాదు

### - కూటమి ప్రభుత్వంలో అవకతవకలకు ఆస్కారం లేదు

**- డీఎస్సీపై ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి - ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ,ఆగస్టు 05: డీఎస్సీ – 2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాజీనామా చేయాలని వైకాపా చేస్తున్న ఆరోపణలను సీనియర్ నాయకులు , ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు బుధవారం నాడు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. వైకాపా చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో అత్యంత పకడ్బందీ చర్యలతో డీఎస్సీ పరీక్షలు నిర్వహించారని తెలిపారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం అభ్యర్థుల దరఖాస్తు స్వీకరణ నుంచి హాల్ టికెట్ల జారీ, ఆన్‌లైన్ పరీక్ష , ఫలితాల వెల్లడి , తుది ఎంపిక వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేసిందన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ నియామకాలపై అనుసరించిన వైఖరిని నాయకులు దొంతు మంగేశ్వరరావు తప్పుబట్టారు. గత పాలకులు ‘మెగా డీఎస్సీ’ అంటూ ఆర్భాటపు ప్రకటనలు చేసి చివరికి ‘టెట్ కమ్ టీఆర్టీ’ పేరుతో నియామకాలు చేపట్టి అభ్యర్థులను గందరగోళానికి గురిచేశారని ఆరోపించారు. 2024 ఎన్నికలకు ముందు కేవలం



6,100 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేశారని విమర్శించారు. అయితే తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సంఖ్యను 16,347కు పెంచి నిరుద్యోగ యువతకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. గతంలో జరిగినట్లుగా అసంబద్ధ విధానాలకు, అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకునే చర్యలకు తమ కూటమి ప్రభుత్వ పాలనలో తావులేదని స్పష్టం చేశారు. కొందరు కావాలనే అవాస్తవ ప్రచారాలతో ప్రభుత్వ పాలనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వాటిని నమ్మవద్దని తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో ఏ ఒక్క అర్హుడికి కూడా అన్యాయం జరగలేదని , కేవలం మెరిట్ ఆధారంగానే ఎంపికలు జరిగాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియలో కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజీకి తావు ఇవ్వలేదని, ఈ విషయంలో తమ ప్రభుత్వ నిబద్ధతను , మంత్రి నారా లోకేష్ బాబు చరిష్మాను ఎవరూ శంకించాల్సిన పనిలేదని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు స్పష్టం చేశారు. కాగా టెట్ అభ్యర్థులకు అక్టోబర్ లో మరో డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడనుందని , డిసెంబర్ లో కూటమి ప్రభుత్వం పరీక్షలు నిర్వహించనుందని తెలిపారు.

# జైల్ బరో ను విజయవంతం చేయండి

**ఆగస్టు10న దేశవ్యాప్తంగా జైల్ భరోకు పిలుపు**

**వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజమౌళి**

**అబ్బాయిపాలెంలో జైలు బరో కరపత్రం ఆవిష్కరణ**



మరిపెడ ప్రజా కలం న్యూస్ ఆగస్టు 5

మరిపెడకేంద్రంలో బిజెపి ప్రభుత్వం అలంబిస్తున్న కార్మిక, కర్షక రైతు, కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య, రైతు సంఘం నేతలు పిలుపునిచ్చారు. బుధవారం మరిపెడ మండల పరిధిలోని అబ్బాయిపాలెం గ్రామంలో మండల స్థాయిప్రజాసంఘాల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా “జైల్ బరో” కరపత్రాన్ని నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతున్న వీరయ్య మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వచ్చిన ఈ బి గ్రామ్ జి చట్టం గ్రామీణ పేదల పని హక్కును కాల రాసిందని వారు తీవ్రంగా విమర్శించారు. పని హక్కును ప్రభుత్వ బాధ్యత నుంచి తప్పించి కోటాలు నిబంధనలు ఆర్థిక భారాలతో రాష్ట్రాలపై మోపి కోట్లాది గ్రామీణ పేదలను నిరుద్యోగంలోకి నెట్టే కుట్ర జరుగుతుందన్నారు. ఈ ప్రజా వ్యతిరేక చట్టాన్ని రద్దు చేసి ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి కనీసం 200 రోజుల ఉపాధికి చట్టబద్ధ హామీ జీవనానికి సరిపడే వేతనం సమయానికి కూలి చెల్లింపు పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించే వ్యవస్థను పున రుద్ధరించే వరకు దేశ వ్యాప్తంగా ఉద్యమాలను ఉ ధృతం చేస్తామన్నారు. ఆహార భద్రత పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజమౌళి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి తగిన పరిమాణంలో బియ్యం గోధుమలు పప్పులు వంట నూనె చక్కెర ఉప్పు తదితర నిత్యవసర వస్తువుల ను అందించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, మల్లన్న, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సైదులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, రైతు సంఘం నాయకులు నందిపాటి వెంకన్న, గుండగాని మధుసూదన్, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కోటేశ్వర రావు, కొండ వెంకన్న, ఎర్ర వెంకన్న, ఇతర ప్రజాసంఘాల నాయకులు సైదులు, జామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

# అటవీ ప్రాంత ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి:




**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

నిర్మల్, ఆగస్టు 05(ప్రజా కలం జాల్లా ప్రతినిధి): జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి (డి.ఎల్.సి) ప్రత్యేక సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన రహదారులు, రవాణా సౌకర్యాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాప్రయోజన ప్రాజెక్టుల అమలులో అటవీ శాఖ అధికారులు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నాణ్యమైన రహదారులు, మెరుగైన మౌలిక వసతుల ద్వారా అటవీ గ్రామాలు జిల్లా, మండల కేంద్రాలతో అనుసంధానమై ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. మైసంపేట పునరావాస గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు తదితర మౌలిక సదుపాయాల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావాస గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ దేవిదాస్, డీటీడీఓ నిహారిక, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, అటవీ, రెవెన్యూ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే రామారావు పటేల్



తానూర్,ఆగస్టు 05(ప్రజా కలం): హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు, సంక్షేమ వసతి గృహాల సమస్యలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, తానూర్ మండలం ‘బోసి’ బిసి హాస్టల్ నూతన భవన నిర్మాణానికి 1.70 కోట్ల నుండి 2 కోట్ల నిధులు వెంటనే మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## భద్రాద్రి మహిళకు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశీస్సులతో రాష్ట్ర కమిటీ కి ఎన్నిక



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఆగస్టు 05

మహాజన మహిళా సమాఖ్య రాష్ట్ర అధికార ప్రతినిధిగా గా ఎన్నికైన భద్రాచలం ప్రాంతానికి చెందిన లత కి, మహాజన మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెల్లం సమ్మక్క కి ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) (మహాజన సోషలిస్టు పార్టీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలనీ, మీ నాయకత్వంలో మాదిగ మహిళలను మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల మహిళలందరినీ ఏకం చేసి, వారి హక్కులు, గౌరవం, సామాజిక న్యాయం కోసం మరింత బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తారని విశ్వసిస్తున్నాము. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో భవిష్యత్తులో జరిగే సామాజిక, రాజకీయ పోరాటాల్లో మీ నాయకత్వం మహిళలకు స్ఫూర్తిగా నిలిచి ఉద్యమ విజయానికి దోహదపడాలని ఆకాంక్షిస్తున్నామనీ ఈ సందర్భంగా తెలియజేసారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



పాలేరు ఆగష్టు 05(ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, 2026–27 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కూసుమంచి, ఖమ్మం జిల్లాలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బి. వీరభద్రరావు, లైబ్రరీ ఇన్‌చార్జి పి. స్రవంతి,విజయ్ కుమార్, విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి. వీరభద్రరావు, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత నోట్‌బుక్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలపై భారం తగ్గించడంతో పాటు విద్యార్థులు మరింత శ్రద్ధతో చదువుకొని ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి విద్యా సంక్షేమ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందించిన నోట్‌బుక్స్‌ను సక్రమంగా వినియోగించి విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తామని తెలిపారు.

## ఎటపాక నుండి కన్నాయిగూడెము వరకు ఆర్ & అండ్ రహదారి నిర్మాణం చేయాలి

### మంగళగిరి జనవాణి ద్రుష్టికి తీసుకెళ్లిన ఎటపాక మండలం జనసేన నాయకులు

### మంగళగిరి జనవాణి కార్యక్రమంనకు హాజరైన విశాఖ ఈస్ట్ ఎం ఎల్ ఏ..వంశీ కృష్ణ యాదవ్

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఆగస్టు 05

పోలవరం జిల్లా,ఎటపాక మండలం ఎటపాక నుండి కన్నాయిగూడెం వరకు ఆర్ & అండ్ బి రహదారి నిర్మాణం చేయాలని మంగళగిరి లో జరిగిన జనవాని దృష్టికి తీసుకెళ్లిన ఎటపాక మండలం జనసేన పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా జనవాణి కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ ఈస్ట్ వంశీకృష్ణ యాదవ్ కు ఎటపాక నుండి కన్నాయిగూడెం వరకు 7.8 కిలోమీటర్లు ఆర్ ౘ బి రోడ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలనీ బుధవారం నాడు మంగళగిరి సెంట్రల్ జనసేన పార్టీ ఆఫీసు నందు జనవాణి కార్యక్రమంనకు రహదారి సమస్య తీసుకెళ్లడం జరిగింది. ఈ సమస్య పై విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ సంబందించి సంబధిత అధికారి తో మాట్లాడి సమస్య గురించి తెలుసుకొని త్వరలో రహదారి సమస్య పరిష్కారం చేస్తానని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకటేష్, గోవింద్ వెంకట్, రాపోలు కుమార స్వామి, పద్దం శ్రీను తదితరులు పాల్గొన్నారు



# చినుకు పడితే చిత్తడి చిత్తడే

**డొంకలను తలపిస్తున్న మున్సిపాలిటీ రోడ్లు - బురదలోనే బడికి పోతున్న బాలలు.**

**పేరుకే మున్సిపాలిటీ - కనీస సౌకర్యాలూ కరువు**

**మౌలిక వసతులపై మండిపడ్డ బోడ అమృత్ నాయక్ తండా 5 వ వార్డు ప్రజలు**



మరిపెడ, ఆగస్టు 05 (ప్రజా కలం న్యూస్):

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బోడ అమృత్ నాయక్ తండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. పేరుకు మున్సిపాలిటీ అయినా ఇక్కడి ప్రజలు నేటికీ డొంక రోడ్ల కాలంలోనే బతుకుతున్నారు. ప్రతిరోజూ బురదమయమై డొంకలను తలపిస్తున్న రోడ్లపైనే స్కూలు పిల్లలు నడుచుకుంటూ బడికి వెళ్తున్నారు. ఈ క్రమంలో పలుమార్లు చిన్నారులు జారి పడిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. వర్షం కురిస్తే పూర్తిగా బురద కూపంగా మారే రోడ్లపై విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు, మహిళలు ప్రాణాలకు తెగించి ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.

**అభివృద్ధి అంటే ఇదేనా?**

పేరుకు మున్సిపాలిటీగా మారి సంవత్సరాలు గడిచినా తండాలో సీసీ రోడ్డు లేదు, డ్రైనేజీ వ్యవస్థ లేదు, వీధిలైట్లు లేవు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలపై పలుమార్లు వినతులు ఇచ్చినా, నాయకుల చుట్టూ తిరిగినా ఎలాంటి ఫలితం లేదు. ఎన్నికల ముందు హామీల వరద.. ఎన్నికల తర్వాత నిర్లక్ష్యం అనేది నిదర్శనంగా నిలుస్తోంది. మేము గిరిజన, బంజారా ప్రజలం కాబట్టే మమ్మల్ని ఇలా నిర్లక్ష్యం చేస్తున్నారా? మా పిల్లల గోడు వినే నాథుడే లేడా? వెంటనే స్పందించి తండాలో రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని తండా ప్రజలు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బోడ అమృత్ నాయక్ తండా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**స్థానిక కాంగ్రెస్ నాయకుడు దస్రు నాయక్ వివరణ**

రోడ్డు వసతి డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల అవస్థలపై బురదలో వెళ్లే పిల్లలు పడుతున్న ఇబ్బందులపై స్థానిక కాంగ్రెస్ నాయకుడు దస్రునాయక్ నీ అడగగా ఆయన మాట్లాడుతూ గతంలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులకి చెప్పిన ఉపయోగం లేకుండా పోయింది ఎమ్మెల్యేకి కూడా పలుమార్లు చెప్పాను త్వరలో వస్తుంది అన్నారు ఈరోజు పిల్లల వీడియో వైరల్ కావడంతోమున్సిపాలిటీ కమిషనర్ నన్ను పిలిచారు అన్నారు వెళ్లి మౌలిక వసతులపై మాట్లాడితే ఒక వారం పది రోజులలో రోడ్డు తప్పకుండా వస్తుంది అని భరోసానిచ్చారు అన్నారు ప్రజలు ఇప్పటివరకు ఇబ్బంది పడ్డందుకు ప్రజలందరికీ క్షమాపణ చెబుతున్నాను అని దస్రు నాయక్ అన్నారు తప్పకుండా ఈసారి రోడ్డు వేయటంలో మా పార్టీ వారైనా సరే వారిని ఇబ్బంది పెట్టైనా సరే రోడ్డు సమస్యపై ముందడుగు వేస్తాను అన్నారు మా ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కి మరొకసారి చెప్పి అతి త్వరలో రోడ్డు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి తండ ప్రజల మన్నలను పొందుతాం అన్నారు

కూసుమంచిలో రూ.1.65 కోట్ల విలువైన

# 331 కిలోల గంజాయి స్వాధీనం

## ముగ్గురు అరెస్ట్... పరారీలో ఎనిమిది మంది



పాలేరు ఆగస్టు 05(ప్రజా కలం న్యూస్ )

ఒడిశా నుంచి కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి రవాణాను కూసుమంచి పోలీసులు ఈగల్ టీం సహకారంతో ఛేదించారు. ఈ ఘటనలో సుమారు 331 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 2026 ఆగస్టు 4న ఒడిశా నుంచి కర్ణాటకకు ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో కూసుమంచి పోలీసులు ఈగల్ టీంతో కలిసి మధ్యాహ్నం 3 గంటల సమయంలో జీళ్లచెరువు శివారులోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఒక బొలెరో వాహనం, ఒక కారు, ఒక మోటార్‌సైకిల్ను ఆపేందుకు ప్రయత్నించగా, పోలీసులు కనిపించగానే నిందితులు పారిపోవడానికి యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వాహనాల్లో భారీ మొత్తంలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పంచనామా నిర్వహించి నిందితుల వద్ద నుంచి 331 కిలోల గంజాయి (అంచనా విలువ రూ. 1,65,50,000), రెండు సెల్‌ఫోన్లు, రెండు వాహనాలు, ఒక మోటార్‌సైకిల్, రూ. 10,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

# టీడబ్ల్యూఎంఎఫ్ తిరుమలాయపాలెం మండల ఇంచార్జీగా గుజ్జ రామకృష్ణ నియామకం!

**- జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి నియామక పత్రం అందజేత!**

**- మండలంలో కమిటీలు పూర్తి చేసి ప్రజా సమస్యలపై పని చేస్తాం - గుజ్జ రామకృష్ణ**

పాలేరు ఆగస్టు 05(ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ వార్డు సభ్యుల సంఘం టీడబ్ల్యూఎంఎఫ్ తిరుమలాయపాలెం మండల ఇంచార్జీగా గుజ్జ రామకృష్ణను జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మండల ఇంచార్జీ గుజ్జ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో టీడబ్ల్యూఎంఎఫ్ కమిటీని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. వార్డు సభ్యుల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం బాధ్యతాయుతంగా అందరం కలిసి పని చేస్తామని అన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ఫోరం వ్యవస్థాపకులు నాగబెల్లి జ్యోతి మరియు జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చోడు 9వ వార్డు సభ్యులు సందు రాజు, కూసుమంచి 5వ వార్డు సభ్యులు మంద నవ్య తదితరులు పాల్గొన్నారు.



# భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**రైతుల సమక్షంలోనే పారదర్శకంగా భూ రీ సర్వే నిర్వహిస్తాం : జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**

**రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత కలుగుతుంది**

**పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొంగర గ్రామసభలో భూ రీ సర్వే పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**

పాలేరు ఆగస్టు 05(ప్రజా కలం న్యూస్ )

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను పూర్తిగా పరిష్కరించి శాశ్వతమైన, పారదర్శకమైన భూ రికార్డులను రూపొందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టివిఎస్ స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం భూ రీ-సర్వే పై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పాల్గొని రైతులకు, గ్రామ ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రజలు భూ సర్వే పై అడిగిన పలు సందేహాలకు కలెక్టర్ నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టివిఎస్ మాట్లాడుతూ గ్రామంలో ముందుగా రెవెన్యూ గ్రామ సరిహద్దులను పూర్తిగా ఖరారు చేస్తున్నామని, అనంతరం ప్రభుత్వ భూములు, భూసేకరణ జరిగిన ప్రాంతాలు, ఇతర ప్రత్యేక భూములను గుర్తించి వేరు చేస్తున్నామని వివరించారు. తరువాత మాత్రమే వ్యవసాయ భూములు, రైతుల వ్యక్తిగత భూములను క్షేత్రస్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో కొలిచి సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, ఆన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కొన్నారని తెలిపారు. కొంతమందికి తక్కువ విస్తీర్ణం నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను సరిచేస్తామని చెప్పారు. గ్రామంలోని ప్రతి రైతుకు 48గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులుస్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు.



భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో పారదర్శకంగా జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని విశ్వసించి భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. కాకరవాయి, బేతుపల్లి గ్రామాల్లో రీ-సర్వే నిర్వహించిన సందర్భం గుర్తుచేస్తూ, అందుకే ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి పూర్తి వివరాలు తెలియజేస్తున్నామని చెప్పారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి 60 రోజుల గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. అనంతరం నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీఓ భవనం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి తహసీల్దారు రాంప్రసాద్, ఎంపిడివో ఎర్రయ్య, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు

**- జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య**

**- ఖమ్మం జిల్లాలో తొలి దశలో కేంద్ర ప్రభుత్వ నూతన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ అమలు**

**- ఫార్మర్ ఐడీ లేదా ఆధార్‌తో అన్ని వర్గాల రైతులకు ఎరువుల కొనుగోలు సౌకర్యం**

ఖమ్మం, ఆగస్టు 05(ప్రజా కలం న్యూస్ )

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్" నూతన యాప్ ద్వారా నేటి (ఆగస్టు 6) నుంచి ఖమ్మం జిల్లాలో ఎరువుల విక్రయాలు నిర్వహించ నున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు అమలులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ అమలులోకి వస్తోందని, తొలి దశలో ఖమ్మం జిల్లాను ఈ నూతన వ్యవస్థకు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 6 నుంచి జిల్లాలోని అన్ని రీటైల్ ఎరువుల దుకాణాల్లో యూరియా, డి.ఎ.పి., పొటాష్‌తో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులను ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా పట్టాదారు రైతులు, ఎన్‌డీఎస్ రైతులు, కౌలు రైతులు తమ ఫార్మర్ ఐడీ లేదా ఆధార్ నంబర్ ఆధారంగా ఎరువులను బుక్ చేసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. జిల్లాలోని ఏ మండలంలోనైనా రైతులు తమకు అవసరమైన ఎరువులను కొనుగోలు చేసుకునే సౌకర్యం ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులకు ఎరువుల బుకింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, క్లస్టర్ స్థాయి సిబ్బంది, ఎరువుల డీలర్లు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఎరువుల బుకింగ్ లేదా కొనుగోలు సమయంలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి లేదా జిల్లా వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అలాగే ఇప్పటివరకు అమలులో ఉన్న యూరియా యాప్ టోల్ ఫ్రీ నంబర్ 1800-123-7157 నూతన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ కు కూడా కొనసాగుతుందని, ఫిర్యాదులు లేదా సాంకేతిక సమస్యలు ఉంటే ఆ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# గద్వాల యువతకు సువర్ణ అవకాశం

**- ఉచిత పోలీస్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**




ప్రజా కలం ఆగస్టు 5 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ నందు సాయి కృప, జోగులాంబ న్యూరో హాస్పిటల్ సమీపంలోని వాసవి ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నందు దీఖవీ= స్టడీ సర్కిల్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పోలీస్ ఎస్ఐ అండ్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ్ల జ్యోతి హాజరయ్యారు. ముందుగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మాట్లాడుతూగద్వాలలో ఎమ్మెల్యే 2015 సంవత్సరంలో స్టడీ సర్కిల్ కోచింగ్ ప్రారంభించి ఈ ప్రాంతంలోని నిరుపేద పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణను అందజేయడం జరుగుతుంది. ఎంతో అనుభవాలు కలిగిన లక్షణాలచే శిక్షణను అందించడం జరుగుతుంది ఎంతోమంది విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలను సాధించడం జరిగింది. అదేవిధంగా మీరు కూడా ఒక నిర్ణీతమైన లక్ష్యాన్ని నెరవేర్చుకొని క్రమశిక్షణతో సంకల్పంతో శ్రద్ధగా లెక్చరర్లు చెప్పే శిక్షణను విని పోటీ పరీక్షలలో మీ ఒక్క నైపుణ్యాన్ని చక్కగా చూపించినట్లయితే అప్పుడు మీరు తీసుకున్న మీరు తీసుకున్న కోచింగ్ కు విలువ పెరుగుతుందని అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్ర లో గద్వాల నియోజకవర్గం అక్షరాస్యతలో వెనుకబడినది ఆసియా ఖండంలోనే గట్టు మండలంలో అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతంగా పిలవబడేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలోని అక్షరాస్యతలో వెనుకబడినదిని మామిడిని తొలగించడం జరిగింది. గత ఆరు సంవత్సరాల నుండి అక్షరాస్యతలో ముందుకు వెళ్లడం జరుగుతుంది ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవడం జరుగుతుంది గట్టు మండలంలో విద్యార్థులు ఉపాధ్యాయ రంగంలో పోలీస్ రంగంలో, వైద్యరంగంలో శిక్షణ పొంది ఉద్యోగ ఉద్యోగాలను సాధించడం జరిగినది. గద్వాల ప్రాంతంలోని విద్యార్థుల కోచింగ్ సెంటర్ల కోసం హైదరాబాదు కర్నూలు వంటి పట్టణాలకు వెళ్లి శిక్షణ పొంది పొందేవారు. కానీ పేద నిరుపేద విద్యార్థులు మాత్రమే చదువులను మధ్యలోనే ఆపేవారు వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల పేద విద్యార్థులు చదువుకోడానికి ఎంతో ఇబ్బంది అవుతుంది కాబట్టి పేద విద్యార్థుల కూడా చదువుకోవాలి అని ముఖ్య ఉద్దేశంతో స్టడీ సర్కిల్ అపార అనుభవం కల లెక్చరర్ల చే ఉచితంగా డీఎస్సీ, బ్యాంకింగ్, గ్రూప్స్ పోలీస్ సంబంధించిన పోటీ పరీక్షలకు శిక్షణను అందించడం జరిగింది. గత పది సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులు శిక్షణ పొంది దాదాపుగా గద్వాల ప్రాంతంలోని 500 మంది పైగా విద్యార్థులు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలను సాధించడం జరిగిందని పేర్కొన్నారు. గద్వాల ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండా గద్వాలలోనే నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజీ, పీజీ కాలేజీ, బాలికల గర్ల్స్ కాలేజీ తీసుకురావడం జరిగింది అదేవిధంగా భవిష్యత్తులో ఇంజనీరింగ్ కాలేజీ, ఎంబీఏ బీబీఏ వంటి కాలేజీలను కూడా గద్వాల ప్రాంతంలో తీసుకువచ్చి ఈ ప్రాంతంలోని విద్యార్థులు చదువుకునే విధంగా నా వంతు సహాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వం కూడా సీఎం రేవంత్ రెడ్డి గారు కూడా గద్వాల ప్రాంతంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ స్కూల్ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది త్వరలో వాటి నిర్మాణం పూర్తిగా కావడం జరుగుతుంది ఈ ప్రాంతంలో ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా కార్పొరేట్ విద్యను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేదవతి వెంకటేశ్వర రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు, వైస్ చైర్మన్ శంకర్, మార్కెట్ చైర్మన్ నల్ల హనుమంత్, ఉమ్మడి జిల్లా చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వై సత్యారెడ్డి, రాజారెడ్డి, విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ ను

# విజయవంతం చేయాలి



**- గొంగళ్ళ రంజిత్ కుమార్**

ప్రజా కలం ఆగస్టు 5 (గద్వాల ప్రతినిధి)

ఈ నెల 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ కు గద్వాల నియోజకవర్గ ప్రజలు, రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.

బుధవారం గద్వాలలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక అంతరాలను తొలగించి, సామాజిక న్యాయ సాధన లక్ష్యంగా ఈ సంకల్ప సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భౌగోళిక తెలంగాణ సాధనతో పాటు సామాజిక న్యాయ తెలంగాణ నిర్మాణమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్పులకు శ్రీకారం చుడుతూ ప్రతి వర్గానికీ సముచిత భాగస్వామ్యం కల్పించే దిశగా తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ పనిచేస్తోందని వివరించారు. సామాజిక వైతాళికులను స్మరించుకుంటూ, సామాజిక న్యాయ విలువలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కల్వకుంట్ల కవిత నాయకత్వంలో సామాజిక న్యాయ సంకల్ప సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నడిగడ్డ ప్రాంత ప్రజలతో పాటు గద్వాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ నాయకులు బుచ్చిబాబు, మండల నాయకులు విష్ణు, అడవి ఆంజనేయులు, మీసాల కిష్టన్న, లక్ష్మన్న, రంగస్వామి, ప్రేమ్ రాజ్, సుభాష్, మునెప్ప, రమేష్, ఆంజనేయులు, ఆశన్న, కేపీ. రామకృష్ణ, సామేల్, పేపర్ స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బడి పిల్లల భద్రతపై ఫోకస్..

### రెండు వాహనాలు సీజ్

### - మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంధం వంశీధర్

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 05(ప్రజా కలం ప్రతినిధి): బడి పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా మోటారు వాహన శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంధం వంశీధర్ ఆధ్వర్యంలో వేములవాడ నుండి చందుర్తి, రుద్రంగి వరకు పాఠశాల విద్యార్థులను తరలించే వాహనాలను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేశారు, వాహనాలు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, బీమా, పర్మిట్ తదితర చెల్లుబాటు అయ్యే పత్రాలను వాహనంలోనే ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా పరిమితికి మించి ప్రయాణికులను, పాఠశాల పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించవద్దని హెచ్చరించారు. తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన రెండు మోటార్ క్యాబ్ (టాటా ఏస్) వాహనాలను సీజ్ చేసినట్లు మోటర్ వేహికిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ తెలిపారు.ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ రమ్య, హోంగార్డు ఎల్లయ్య పాల్గొన్నారు.



## ఉపాధి హామీ సిబ్బందికి బకాయిలు విడుదల చేయాలి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సీపీఐ నేత గుంటి వేణు వినతి

వేములవాడ ఆగస్టు 05 ( ప్రజా కలం ప్రతినిధి) : రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సుమారు 12 వేల మంది సిబ్బందికి గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీపీఐ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక కూలీలకు ఉపాధి కల్పించడం, పనులను పర్యవేక్షించడం, పనుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు,చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషిస్తున్న సిబ్బంది బకాయిలు నిలిచిపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. సిబ్బంది పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉపాధి హామీ సిబ్బందితో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రూ.1.40 కోట్ల పనులకు శ్రీకారం

### -రూ.1.40 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన..

పటాన్‌చేరు, ఆగస్టు 5 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చేరు,ముత్తంగి డివిజన్ల పరిధిలో కొత్తగా ఏర్పడుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం నందన్ ప్యారడైజ్ కాలనీలో రూ.67.50 లక్షలతో సిమెంట్ రహదారులు, డీఎన్ కాలనీలో రూ.36.50 లక్షలతో తాగునీటి పైపులైన్, వెలిమల స్మశానవాటికలో రూ.36.08 లక్షలతో రక్షణ గోడ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి కాలనీకి సిమెంట్ రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ సురేష్, ఉప ఇంజినీర్ కృష్ణవేణి, రాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, విజయ్ కుమార్, ఉపేందర్, దేవేందర్ యాదవ్, కొమరయ్య, శ్రీశైలం, ఉమేష్, నాగరాజు, రవీందర్ రెడ్డి, నర్రా బిక్షపతి, కుమార్ గౌడ్, ప్రభాకర్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, వెంకటేష్, అశ.



# సైబర్ సురక్షిత తెలంగాణకు విద్యార్థులే బాటసారులు

### - సురక్ష కా తిరంగా ర్యాలీలో ఎస్పీ మహేష్ బి. గితే పిలుపు.

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 0 5 ( ప్రజా కలం ప్రతినిధి) :

సైబర్ నేరాల నియంత్రణలో ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధమని, విద్యార్థి దశ నుంచే సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సురక్ష కా తిరంగా--సైబర్ స్వతంత్ర తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో కలిసి భారీ సైబర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు అత్యాధునిక పద్ధతులతో ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు, సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల ద్వారా వచ్చే పెట్టుబడి, ఉద్యోగాలు, స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో వచ్చే ఆఫర్లను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే కాల్స్, లోన్ యాప్స్, అనుమానాస్పద లింకులు, అపరిచితుల సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో బాధ్యతగా వ్యవహరించాలని, అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులు, సందేశాలకు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సైబర్ మోసానికి గురైన వెంటనే గోల్డెన్ అవర్‌లోనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని వివరించారు,జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, విద్యా సంస్థల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్న ఎస్పీ,"అగు.. ఆలోచించు.. నిజం నిర్ధారించు.. సైబర్ భద్రత పెంచు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు గణేష్, నాగరాజు, జునైద్, సైబర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# సంగారెడ్డికి రూ.100 కోట్ల రోడ్ల వరం

### జగ్గారెడ్డి చొరవతో 83 కి.మీ. రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరు

### 29 కి.మీ. ఆర్అండ్‌బీ, 54 కి.మీ. పంచాయతీరాజ్ రోడ్లు.. త్వరలో పనుల ప్రారంభం



సంగారెడ్డి, ఆగస్టు 5 (ప్రజా కలం): సంగారెడ్డి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. ఎమ్మెల్యే జగ్గారెడ్డి చొరవతో రూ.100 కోట్ల నిధులు మంజూరై, మొత్తం 83 కిలోమీటర్ల మేర కొత్త రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు. ఇందులో 29 కిలోమీటర్లు ఆర్అండ్‌బీ శాఖ, 54 కిలోమీటర్లు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో అభివృద్ధి చేయనున్నారు. పనులను త్వరలో ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని వెల్లడించారు.

ఈ మేరకు ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జగ్గారెడ్డి, పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాడైన రహదారుల మరమ్మతులు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన రోడ్లనే ప్రజలు ఇప్పటికీ వినియోగిస్తున్నారని, వాటి నిర్వహణను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.

నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు, గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలను అనుసంధానించేలా కొత్త రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు.

గతంలో పూర్తయి బిల్లులు పెండింగ్‌లో ఉన్న పనులపై కూడా సమావేశంలో చర్చించామని, ఆ బిల్లుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడతానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో

జాతీయ రహదారి--65 నుంచి లక్డారం--బ్యాతోల్ మీదుగా ఇస్మాయిల్‌ఖాన్‌పేట వరకు 6.20 కి.మీ.

జాతీయ రహదారి--65 పరివార్ దాబా నుంచి ఇస్మాయిల్‌ఖాన్‌పేట వరకు 6.50 కి.మీ.

పెద్దాపూర్--అనంత్‌సాగర్ మీదుగా తొగర్‌పల్లి, అలియాబాద్, కొండాపూర్, మారేపల్లి వరకు 16.10 కి.మీ.

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో

జాతీయ రహదారి--65 నుంచి చిమ్నాపూర్ తండా వరకు 6.67 కి.మీ.

జేసీ బంగ్లా--రాజంపేట మీదుగా మల్కాపూర్ ఎక్స్‌రోడ్డు వరకు 3.73 కి.మీ.

సంగారెడ్డి--తాళ్లపల్లి 1.64 కి.మీ.

శంకర్‌పల్లి రోడ్డు--చేర్యాల 1.97 కి.మీ.

మామిడిపల్లి--తున్కిల తండా 1.73 కి.మీ.

ఎర్దనూరు--ఇస్మాయిల్‌ఖాన్‌పేట 1.58 కి.మీ.

శంకర్‌పల్లి రోడ్డు--కలివేముల, చెర్లగూడెం 2.76 కి.మీ.

జాతీయ రహదారి--65 నుంచి మెలిగిరిపేట (ఆరూరు మీదుగా) 2.95 కి.మీ.

నదాశివపేట--మాచిరెడ్డి వల్లి (వెంకటాపూర్ మీదుగా) 5.72 కి.మీ.

అనంత్‌సాగర్--సదాశివపేట (రేజింతల్ మీదుగా) 3.63 కి.మీ.

మోమిన్‌పేట రోడ్డు--అనంత్‌సాగర్ 4.52 కి.మీ.

కొండాపూర్--ఎదురుగూడెం 2.35 కి.మీ.

గొల్లపల్లి--పరమేశ్వరగుట్ట 2.87 కి.మీ.

కొండాపూర్--నాగ్‌సాన్‌పల్లి 1.15 కి.మీ.

మారేపల్లి--సీహెచ్ కోనాపూర్ 10.50 కి.మీ.

ఈ పనులు పూర్తయితే సంగారెడ్డి నియోజకవర్గంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ప్రయాణ సౌలభ్యం మరింత పెరగనుంది.

## ప్రారంభానికి సిద్ధమైన నల్గొండ ఎక్స్ రోడ్స్ ఫ్లైఓవర్

### రూ.620 కోట్లతో 3.32 కిలోమీటర్ల పొడవు నిర్మాణం..

### గతంలో 35 నిమిషాల ప్రయాణం..నేడు ఐదు నిమిషాల్లోనే....

### నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం,జీహెచ్ఎంసీ అధికారులు



హైదరాబాద్, ఆగస్టు 5 (ప్రజాకలం) :

గ్రేటర్ నగరంలో ప్రయాణికులకు మరో ఫ్లై ఓవర్ అందుబాటులోకి రానుంది. పాతనగరంలో ట్రాఫిక సమస్యలను చెక్ పెట్టుతూ...నిర్మాణ పనులు పూర్తి చేసుకుని త్వరలోనే అందుబాటులోకి రానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందులో భాగంగా బుదవారం నల్గొండ ఎక్స్ రోడ్స్ జంక్షన్ నుంచి ఒవైసీ హాస్పిటల్ జంక్షన్ వరకు చేపట్టిన ఫ్లై ఓవర్ ఫనులను గ్రేటర్ అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయని వెల్లడించారు. నల్గొండ ఎక్స్ రోడ్స్ ఫ్లైఓవర్ పనులు చివరి దశకు చేరినట్లు ఆయన వివరించారు.వాహనదారులకు సుఫీలు, సిగ్నల్ రహిత ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో రూ.620 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులను చేపట్టినట్లు వెల్లడించారు. కాగా ఈ మార్గంలో ప్రయాణించాలనంటే సుమారు 35 నిమిషాలు తప్పదని స్పష్టం చేశా రు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తికావడంతో వాహనదారులు కేవలం ఐదు నిమిషాల్లోనే చేరుకుం టారని వెల్లడించారు.?ర్యాంప్‌లతో కలిపి మొత్తం 3.32 కిలోమీటర్ల పొడవునా నిర్మిస్తున్న ఈ బృహత్ వంతెన నల్గొండ ఎక్స్ రోడ్స్, చంచల్‌గూడ, సైదాబాద్, సంతోష్ నగర్, ఐఎస్ సదన్, ఒవైసీ హాస్పిటల్ జంక్షన్లను కలుపుతుంద న్నారు.ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన మొత్తం 88 స్పాన్‌లకు సంబంధించి గార్డర్లు, స్లాబ్ పనులు పూర్తి అయ్యాయ న్నారు. ఫ్లైఓవర్‌కు సంబంధించిన అప్ ర్యాంప్, డౌన్ ర్యాంప్ పనులు పూర్తికాగా బీటీ రోడ్డు నిర్మాణం, సర్వీస్ రోడ్ల పనులు పూర్తిచేశారని తెలిపారు. ప్రస్తుతం రోడ్డు మార్కింగ్స్, సైన్ బోర్డుల ఏర్పాటు, పెయింటింగ్ పనులు, సైడ్ ర్యాంప్‌ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. ఈపనులు పూర్తి కాగానే ఫ్లైఓవర్‌ను ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేస్తామన్నారు.

## తుది దశకు చేరిన హై లెవల్ బ్రిడ్జ్ పనులు..

### మూసారాంబాగ్ వద్ద మూసి పై నిర్మాణం...

### రూ.52 కోట్లతో 220 మీటర్ల పొడవు నిర్మాణం.....

### బ్రిడ్జి నిర్మాణం పూర్తి,కొనసాగుతున్న రైలింగ్ పనులు...

### అంబర్‌పేట్, మలక్‌పేట్ మధ్య కనెక్టివిటి..

హైదరాబాద్, ఆగస్టు 5ప్రజాకలం ప్రతినిధి.

మూసీ నది పై మూసారాంబాగ్ వద్ద చేపట్టిన హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం తుది దశకు చేరుకుందని జీహెచ్ఎంసీ అధికారుల



తెలిపారు.బుధవారం మూసి నది పై కొనసాగుతున్న బ్రిడ్జీ ఫనులను మంత్రి పొనం ప్రభాకర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. అంబర్‌పేట్ ,మలక్‌పేట్ ప్రాంతాల మధ్య నిరంతర రవాణా సౌకర్యాన్ని అందించే లక్ష్యంతో ఈ వంతెన నిర్మాణ చేపట్టినట్లు వివరించారు. రూ. 52.00 కోట్ల అంచనా వ్యయంతో 220 మీటర్ల పొడవునా ఈ బ్రిడ్జ్ నిర్మాణ ఫనులు వేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే వంతెన ప్రధాన నిర్మాణం,బ్రిడ్జికి ఇరువైపులా రైలింగ్ పనులు పూర్తయ్యాయని స్పష్టం చేశారు. అంబర్‌పేట్ వైపు అప్రోచ్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా మలక్‌పేట్ వైపు అవసరమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం ,అప్రోచ్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులకు మంత్రి ఆదేశించారు.వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.వంతెన అందుబాటులోకి వస్తే వర్షాకాలంలో మూసీ వరద ఉధృతి వల్ల ఎదురయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ ఏరియా,అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జెయేషన్ రంజన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్,మంత్రి అజారుద్దీన్,జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రయాంక ,స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం..

### -డ్రగ్స్‌కు నో..యువతకు జీఎంఆర్ పిలుపు..

పటాన్‌చెరు, ఆగస్టు 5 (ప్రజా కలం) ప్రతినిధి

మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.పటాన్‌చెరు డివిజన్‌లోని మైత్రి మైదానంలో నషా ముక్తి భారత్ అభియాన్, బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ,యువత దేశ భవిష్యత్తని, మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్యం, కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు కలిసి వ్యసనాల



నివారణకు కృషి చేయాలని కోరారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి విద్యాసంస్థ మాదకద్రవ్యాల రహితంగా మారేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, బాల్ రెడ్డి, నర్రా బిక్షపతి, అశోక్, హనుమంత్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు పాల్గొన్నారు..



# వెలువర్తిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

వలిగొండ ఆగస్టు 5 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెలువర్తి సెక్టారు వెలువర్తి గ్రామంలోని 1,2,3 అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది,బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చేముడాల అనిత,పంచాయతీ కార్యదర్శి గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు,వైద్య సిబ్బంది మాట్లాడుతూ తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లిపాలు ఎంతో కీలకమని వివరించారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తప్పనిసరిగా ముర్రుపాలు పట్టాలని పిలుపునిచ్చారు. తల్లిపాలు బిడ్డను అనేక రకాల వ్యాధుల నుండి కాపాడుతాయని,ముర్రు పాలు పిల్లల జీర్ణశయాన్నీ శుభ్రపరుస్తాయని తెలిపారు. తల్లి,బిడ్డల ఆరోగ్యమే సమాజానికి ముఖ్యాంశమని,ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నీలమ్మ,రమాదేవి, సంధ్యారాణి,ఏఎన్ఎం సాలమ్మా,ఆశ వర్కర్లు,లక్ష్మీనర్సమ్మ,నమ్రత,లక్ష్మి, బాలింతలు,గర్భిణీలు,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

వలిగొండ ఆగస్టు 5 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ అంగన్వాడీ 1,2 కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్లు,దుబ్బ ప్రేమలత,ఎలిమినేటి వసంత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు,బాలింతలకు అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని,తొలి ఆరు నెలల పాటు,తల్లిపాలు మాత్రమే అందించాలని,సూచించారు. తల్లులు సమతుల్య పోషకాహారం,తీసుకుంటేనే శిశువులకు అవసరమైన పోషకాలు అందుతాయని, వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.కె రసూల్,వార్డు సభ్యులు ఎస్.కె నజీనా,ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ తేజస్విని,ఏఎన్ఎం వినోద,ప్రధానోపా ధ్యాయురాలు సుధారాణి,ఆశ వర్కర్ ఊర్మిళ,గర్భిణీలు, బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కార్మిక విభాగం కొకన్వీనర్ గా తలురి రాము నియామకం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ చెందిన తలురి రాము, మేడ్చల్ జిల్లా కార్మిక విభాగం కో-కన్వీనర్ గా రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ శ్రీనివాస్ నియామించారు. ఈ సందర్భంగా



ఆయన మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి మరియు మహంకాళి ఇంచార్జ్ నందన దివాకర్ మరియు బిజెపి సీనియర్ నాయకులు బాలచందర్ వర్మ మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి నాయకులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ... పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మికుల పక్షాన పని చేస్తానని తెలిపారు. తనకు అందరూ సహకరించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ బదిలీ

## వలిగొండ ఎస్ఐగా శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు

వలిగొండ ఆగస్టు 5 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా,యాదాద్రి



జోన్-5 పరిధిలో పోలీసు శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ల బదిలీలు,పోస్టింగులకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. పరిపాలనా అవసరాలు, ప్రజాహితం దృష్ట్యా ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని డీఐజీ కార్యాలయం పేర్కొంది. ప్రస్తుతం వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న వై. యుగేందర్ గౌడ్ ను వీఆర్, యాదాద్రి భువనగిరికి బదిలీ చేశారు. నల్గొండ జిల్లా వాడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఏ. శ్రీకాంత్ రెడ్డిని వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా నియమించారు. ఈ మేరకు నల్గొండ,యాదాద్రి భువనగిరి జిల్లాల ఎస్పీలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# అభివృద్ధికి వారధులు ప్రధాన రహదారులు దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ లో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర

## బౌరంపేట్ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సిఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు... సీఆర్ఎంపీ రోడ్డు నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ, వాహనాల రద్దీ వంటి సమస్యలను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... వేగంగా విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా వెలుస్తున్న కాలనీల్లో ప్రజల మౌలిక వసతులను తీర్చేందుకు ప్రణాళిక బద్ధంగా భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి వసతితో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి అభివృద్ధి పరుస్తామని అన్నారు. డిపిఎస్ స్కూల్ - బౌద్రాయి ప్రధాన సిఆర్ఎంపి రహదారిలో భారీ వాహనాల రద్దీతో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిపై సిఎంసి కమిషనర్ సృజన, ఈఈ రత్నాకర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే సిఆర్ఎంపి రోడ్డును వెంటనే అభివృద్ధిపరచాలన్నారు. భారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారినందున భారీ వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ ఎగువ ప్రాంతంలోని మురుగునీటిని ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా మళ్లింపు చేపట్టి భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట మణికిరణ్, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, డీజీఎం ప్రమీలా, ఏఈ వెంకటేష్, విద్యుత్ ఏఈ సాయికిరణ్, పోలీస్ అధికారులు, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాదాసు వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీయాదవ్, హనుమంత్ రావు, సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, సాయిరెడ్డి, మన్నె శేఖర్ ముదిరాజ్, సాంబశివరెడ్డి, బొబ్బ శ్రీనివాస్ రావులు పాల్గొన్నారు.



# సిపిఐ తలపెట్టిన బదలావ్ జరూరి హై ప్రచార యాత్ర వాల్ పోస్టర్లు విడుదల

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఆధ్వర్యంలో తలపెట్టిన (బదలావ్ జరూరి హై) మార్పు కావాలి వాల్ పోస్టర్లు నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్పలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా, రైతు, విద్యార్థి, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపడుతున్న సెప్టెంబర్ 1వ తేదీన ఛలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 06 నుండి 14వరకు ప్రచార యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశం అభివృద్ధి చెందాలంటే మార్పు కావాలని (బదలావ్ జరూరి హై) అన్నారు. ఇటీవల పేపర్ లీకేజీలు, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలు, నూతన రైతు వ్యతిరేక చట్టాలు, నిరుద్యోగ యువత పెరగడం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ ప్రచార యాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పొన్నాకంటి దస్తగిరి, రాము, పుష్పమ్మ, సత్తమ్మ, లక్ష్మి, కవిత, రవి, పద్మ, నర్సమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వమే ముద్దు

## అంగన్వాడీలో తన కూతురిని చేర్పించిన బొమ్మిరెడ్డి గూడెం సర్పంచ్ జైపాల్ నాయక్.



సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 05( ప్రజా కలం):

ప్రభుత్వ విద్యపై విశ్వాసం వ్యక్తం చేస్తూ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, బొమ్మారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ తన కుమార్తె జాదావత్ మోక్ష నాయక్ ను సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కెపిహెచ్బి కాలనీ ఫేజ్-2లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అడ్మిషన్ చేయించారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, గుడ్లు, ఆటల ద్వారా అభ్యాసం, వర్క్‌బుక్స్, ప్రాథమిక విద్య అందిస్తూ పాఠశాలపై భయం పోగొట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. "ప్రభుత్వ బడుల్లో చదువులు మన పిల్లల జీవితాలకు వెలుగులు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సంక్షేమ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అందుకే నా కూతురిని ప్రభుత్వ అంగన్వాడీలో చేర్పించాను" అని జైపాల్ నాయక్ అన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రజలు మరింతగా ఆదరించాలని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.



# ప్రజల కోసం పనిచేయాలి :కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పరిధిలోని సాయిబాబానగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా హన్మంత్ రెడ్డి చందు ముదిరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికిరణ్ పటేల్, డీసీసీ కమిటీ సభ్యులు గోరికర్ కరణ్, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ గఫ్ఫార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింహా గౌడ్, రాజిరెడ్డి, రాంచందర్, నగేష్ రెడ్డి, అంజిరెడ్డి, రాజు చారి, హరి, యాసిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు జానీ, అజ్జు, సన్నీ, శ్రీకాంత్, మాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# యువత, విద్యార్థులు, సామాన్య ప్రజల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరించాలి..

## బోడుప్పల్ సర్కిల్‌లో బొమ్మక్ అజయ్ ఆధ్వర్యంలో స్టిక్కర్ ప్రచారం

బోడుప్పల్,ఆగస్ట్05 (ప్రజాకలం న్యూస్)

యువత, విద్యార్థులు, సామాన్య ప్రజల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరించాలని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు బొమ్మక్ అజయ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ సర్కిల్‌లో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బుధవారం స్టిక్కర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ--షా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల గొంతుకను అణచివేయడం సాధ్యం కాదని, ప్రజా సమస్యలపై యువజన కాంగ్రెస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అజ్జు, చంద్రిక, మేడ్చల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బద్దుల శ్రీకాంత్,అర్జున్ రెడ్డి,రాపోలు పవన్,రాపోలు రాము తదితరులతో పాటు జిల్లా వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కూల్ బస్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు చికిత్స పొందుతూ మృతి

## తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05 : ( ప్రజా కలం ప్రతినిధి )



తేదీ 31.07.2026 రోజున సాయంత్రం అందాద 5:45 గంటలకు పని నిమిత్తం మెరుగట్ల వెళ్లి వర్ష కుండ గ్రామానికి వస్తున్న వర్షకొండ గ్రామ బస్టాండ్ దగ్గరలోని చర్చి ముందు రవీంద్ర స్కూల్ మెట్పల్లి బస్సు టీజీ 21 టి 1192 డ్రైవర్ గుండు గణేష్ తండ్రి గంగారం వయస్సు (59) సంవత్సరాలు మెట్పల్లి అను అతను బస్సును అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుతూ బస్సులు వెనక్కి తీస్తూ ఆకస్మాత్తుగా రోడ్డుపైకి ఎక్కించగా మృతుడు సల్వాల రాజేష్ తండ్రి నడిపి రాజన్న వయస్సు (28) సంవత్సరాలు వర్షకొండ అను ఆతను నడుపుతున్న ద్విచక్ర వాహనం యమహా ఆర్ 15 టీఎస్ 21 సి 1115 బండి అదుపుతప్పి స్కూల్ బస్సు యొక్క ముందు టైరు భాగంలో గుద్దుకోగా మృతుడు రోడ్డుపై పడి తలకి బలమైన రక్త గాయం అవ్వగా వెంటనే మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ఆ తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం మైత్రి హాస్పిటల్ కి తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ పట్టణంలోని ప్రతిభ హాస్పిటల్లో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ తేదీ 05.08.2026 బుధవారం రోజున ఉదయం అందాద 12:59 గంటల సమయం లో చికిత్స పొందుతూ మరణించినాడని డాక్టర్లు ధ్రువీకరించినారని మృతుడి తల్లి అయిన సల్వాల నర్సు అను ఆమే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## కమ్యూనిటీ పోలీసింగ్‌లో వేల్పూర్ ఎస్సై సంజీవ్ పిలుపు

## ట్రిపుల్ ఐటీ సీటు సాధిస్తే నా వంతుగా ప్రోత్సాహక బహుమతులు

## కుకునూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 05: విద్యార్థులు మొబైల్ ఫోన్లు, మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేల్పూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై) సంజీవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కుకునూరు ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కమ్యూనిటీ పోలీసింగ్ ఉద్దేశించి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సంజీవ్ మాట్లాడుతూ.. సమాజంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి, కల్తీకల్లు మహమ్మారి విపరీతంగా పెరిగిపోతున్నాయని, విద్యార్థులు వీటి బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. నేటి రోజుల్లో సహజ మరణాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే అసహజ మరణాలే ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఐదేళ్లు దాటిన చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. తల్లిదండ్రుల బైక్‌లపై వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించడం బాధ్యతగా గుర్తుచేశారు. మైనర్ బాలబాలికలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు అభినందనలు – ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఆఫర్ రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, ట్రిపుల్ ఐటీ లో సీటు సంపాదించే కుకునూరు పాఠశాల విద్యార్థులకు తన వంతు సహకారంగా ప్రత్యేక బహుమతులు (గిఫ్ట్స్) అందిస్తానని ఎస్ఐ ప్రకటించారు. పాఠశాల క్రమశిక్షణను, ఆహ్లాదకరమైన పరిసరాలను పరిశీలించిన ఆయన.. ప్రధానోపాధ్యాయులు హరిచరణ్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం ఎస్ఐ సంజీవ్‌ను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి. హరిచరణ్, ఉపాధ్యాయులు పతాని గంగాధర్, శ్రీధర్ రావు, మల్కన్నా, నాగరాజు, రవీందర్, హరిత, అశోక్, పోలీస్ కానిస్టేబుల్ సుమన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సైబర్ జాగృతి దివస్ సందర్భంగా

# విజయ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమము ,

## ర్యాలీ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

## అప్రమత్తతే రక్షణ -- ధృవీకరణే భద్రత - అవగాహనే ఆయుధం" అని పిలుపునిచ్చారు



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)ఆగస్టు 05: జాతీయ సైబర్ జాగృతి దివస్ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా – – సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ వైపు" రాష్ట్రవ్యాప్త సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు నిజామాబాద్ నగరంలోని విజయ రూరల్ ఇంజినీరింగ్ కళాశాల లో సైబర్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐపీఎస్.ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు విద్యార్థులు , అధ్యాపకులు మరియు సిబ్బందితో కలిసి సైబర్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ , నేటి డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో , అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా స్టాక్ ట్రేడింగ్ మరియు స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. మోసగాళ్లు "100% గ్యారంటీ రిటర్న్స్" , "డైలీ ప్రాఫిట్" , "ఇన్‌సైడర్ టిప్స్" , "ప్రత్యేక పెట్టుబడి అవకాశాలు" వంటి తప్పుడు హామీలతో అమాయక ప్రజలను ఆకర్షిస్తున్నారని తెలిపారు. నకిలీ ట్రేడింగ్ యాప్‌లు , నకిలీ వెబ్‌సైట్లు , వాట్సాప్ మరియు టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ప్రారంభంలో నకిలీ లాభాలను చూపించి , అనంతరం మరింత పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెట్టి , చివరకు జైష్ , ప్రాసెసింగ్ ఫీజు , అప్‌గ్రేడేషన్ ఛార్జీలు వంటి పేర్లతో అదనపు డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు.
అదేవిధంగా నకిలీ ఆర్థిక సలహాదారులు , నకిలీ కంపెనీ ప్రతినిధులుగా నటిస్తూ చట్టబద్ధమైన అనుమతులు లేని సంస్థల ద్వారా పెట్టుబడులు సేకరించి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. అధిక లాభాలు వస్తాయని చెప్పే ప్రతి పెట్టుబడిని నమ్మవద్దు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ లేదా బ్రోకర్ అధికారికంగా నమోదు అయి ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించాలి. సోషల్ మీడియా , వాట్సాప్ , టెలిగ్రామ్ లేదా అపరిచిత వ్యక్తులు ఇచ్చే పెట్టుబడి సూచనలను నమ్మరాదు. వెంటనే పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేసే వ్యక్తులను విశ్వసించరాదు. పెట్టుబడి పెట్టే ముందు కుటుంబ సభ్యులు లేదా అర్హత కలిగిన ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవాలి. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.
త్వరితగతిన ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రజల భద్రతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని , సైబర్ నేరాల నియంత్రణకు బ్యాంకులు , ఆర్థిక సంస్థలు మరియు సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అయితే ప్రజల్లో అవగాహన పెంపొందినప్పుడే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ప్రతి పౌరుడు



Be Alert -- Be Aware -- దీవ ఝుటవ" అనే సూత్రాలను పాటిస్తూ, " అప్రమత్తతే రక్షణ -- ధృవీకరణే భద్రత -- అవగాహనే ఆయుధం" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు , పోలీసు అధికారులు , అధ్యాపకులు మరియు సిబ్బందితో కలిసి సైబర్ అవగాహన పోస్టర్స్ ఆవిష్కరణ చేసి,ర్యాలీ నిర్వహించి ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు ఏసీపీ బి. ప్రకాష్ యాదవ్ , నిజామాబాద్ రూరల్ ( నార్త్ ) సీఐ శ్రీనివాస్ , సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మొహీద్ పాషా , మాక్లూర్ ఎస్సై అనిల్ కుమార్ , సైబర్ క్రైమ్ ఎస్ఐలు రవి కుమార్ , ప్రవాళిక , సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది , విజయ రూరల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్ గణేష్ , సురేష్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఇద్దరికి జైలు శిక్ష

## కమ్మర్‌పల్లి ఎస్సై సీహెచ్ సతీష్ వెల్లడి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 05: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించినట్లు కమ్మర్‌పల్లి ఎస్సై సీహెచ్ సతీష్ తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేసిన పోలీసులు బుధవారం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు.కోర్టు విచారణలో నేరం రుజువు కావడంతో ఉప్లూర్ గ్రామానికి చెందిన పసేపు తిరుపతికి నాలుగు రోజుల సాధారణ జైలు శిక్ష, అదే గ్రామానికి చెందిన దుబ్బాక ముత్తగౌడ్‌కు పది రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుల ప్రాణాలతో పాటు రోడ్డుపై ప్రయాణించే అమాయక ప్రజల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లను కూడా రద్దు చేసేలా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలకు అప్రమత్తంగా ఉండాలి.. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి - ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఆగస్టు 05: మెండోరా మండల పరిధిలోని పోచంపాడు ప్రభుత్వ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై బుధవారం ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ, సాంకేతికత పెరుగుతున్న నేటి రోజుల్లో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు జరిగే విధానాలను, సైబర్ నేరగాళ్లు అమాయకులను ఎలా బురిడీ కొట్టిస్తారో విద్యార్థులకు ఉదాహరణలతో వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచిత వ్యక్తులతో బ్యాంక్ వివరాలు, ఓటీపీలు పంచుకోవద్దని, ఒకవేళ మోసపోతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి యువత దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును పాడుచేసుకోవద్దని హితవు పలికారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకుని ఉన్నత లక్ష్యాల వైపు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా యువకుడు మృతి: భీంగల్ పరిధిలో విషాదం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 05 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పరిధిలోని దేవక్కపేట గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన గుగులోతు ప్రమోద్ అనే యువకుడు తన బైక్ మీద దేవక్కపేటలోని బంధువుల ఇంటికి వచ్చాడు. బంధువులను కలిసి తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండగా, దేవక్కపేట గ్రామ శివారుకు చేరుకునే సరికి రోడ్డుపై నిర్లక్ష్యంగా నిలిపి ఉంచిన ఒక ట్రాక్టర్ ట్రాలీని ప్రమోద్ బైక్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రమోద్ తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బైక్ వెనుక కూర్చున్న గుగులోతు నరేందర్ తీవ్రంగా గాయపడటంతో స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక సూచికలు లేకుండా, అత్యంత నిర్లక్ష్యంగా ట్రాలీ ట్రాక్టర్‌ను పార్క్ చేసిన గంధం రవిపై భీంగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రహదారులపై వాహనాలు నిర్లక్ష్యంగా పార్క్ చేస్తే కఠిన చర్యలు భీంగల్



ఎస్సై ఈ ప్రమాద సంఘటనపై భీంగల్ ఎస్సై సిహెచ్.తిరుపతి మాట్లాడుతూ.. రహదారులపై, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు, ట్రాలీలు మరియు ఇతర వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం నేరమని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాలను నిలిపివేయాల్సి వస్తే, ఖచ్చితంగా రేడియం రిఫ్లెక్టర్లు లేదా ఇతర హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వాహనదారుల నిర్లక్ష్యం వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

## -మునిరాబాద్ సర్పంచ్ కేతావత్ చందర్ నాయక్



బొమ్మలరామారం ఆగస్టు 05, (ప్రజా కలం) ప్రజల భాగస్వామ్యం, క్రమశిక్షణ, ఐక్యతతోనే గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని మునిరాబాద్ సర్పంచ్ కేతావత్ చందర్ నాయక్ అన్నారు.బుధవారం రోజున బొమ్మలరామారం మండలం, మునీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ నాలుగు దశాబ్దాలుగా సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పథకాల అమలుకు ముందు జననిర్మాణ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, కులమతాలకు అతీతంగా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తోందన్నారు. వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజలనే నాయకులుగా, యాజమాన్యులుగా, లబ్ధిదారులుగా తీర్చిదిద్దడం సంస్థ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. బాలవికాస సంస్థ ఆదర్శ గ్రామ పథకం ప్రతినిధి వసంత మాట్లాడుతూ,ఆదర్శ గ్రామం అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం కాదన్నారు..గ్రామ ప్రజలందరూ క్రమశిక్షణతో,నియమ నిబంధనలను పాటిస్తూ,"ఒకే మాట--ఒకే బాట"అనే భావనతో ఐక్యంగా ముందుకు సాగితేనే ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాను గారు, బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ రమేష్, డెవలప్మెంట్ ఏజెంట్ బోయిన్ పల్లి రమేష్ నాయక్, ఉపసర్పంచ్ బాబు గౌడ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు, మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీ బొమ్మలరామారంలో ఘనంగా ఇంటర్మీడియట్ ఫ్రెషర్స్ పార్టీ -- స్కూల్ టాపర్‌కు రూ.5,000 నగదు ప్రోత్సాహకం



బొమ్మలరామారం ఆగస్టు 05 (ప్రజా కలం):యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో బుధవారం రోజున ఇంటర్మీడియట్ విద్యార్థినుల కోసం ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సాయి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని నూతన విద్యా సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి స్కూల్ టాపర్‌గా నిలిచిన కొమ్ము అక్షిత (డి/ఓ మైపాల్) ను ఘనంగా సత్కరించారు.ప్రముఖ విద్యావేత్త డా.ఋషి పర్వతపూర్ రిటైర్డ్ హెడ్‌మాస్టర్,విద్యార్థిని ప్రతిభను అభినందిస్తూ రూ.5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఈ సత్కార కార్యక్రమంలో ఎంఈఓ రోజారాణి,కాంప్లెక్స్ హెచ్ఎం,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులకు స్ఫూర్తినివ్వవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సాయి లక్ష్మి అతిథులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని పేర్కొన్నారు.




## ఆధ్యాత్మిక వెలుగులతో నంద్యాల డైసిస్ ను

# అగ్రస్థానంలో నిలుపుదాం.

-నేత్రపర్వంగా నంద్యాల బిషప్ డాక్టర్ సంతోష్ ప్రసన్న రావు వార్షికోత్సవ సంబురం.

-హాజరైన తమిళనాడు రాష్ట్ర సినాడ్ జాతీయ మోడరేటర్మ డాక్టర్ ప్రిస్కిల్లా రూబిన్ మార్క్.

-రాయలసీమ బిషప్ ఐజక్ వరప్రసాద్ రావు, భారతి, బ్యూలా సంతోష్ ప్రసన్న రావు.

-షాపింగ్ కాంప్లెక్స్ ప్రార్థనా మందిరాల ప్రారంభోత్సవం.





**నంద్యాల, ఆగష్టు 5 (ప్రజాకలం) :**

నంద్యాల సిఎస్ఐ డైసిస్ బిషప్ డాక్టర్ సంతోష్ ప్రసన్న రావు నంద్యాల పీఠాధిపతి పూర్తియిన ప్రథమ వార్షికోత్సవ సంబురం స్థానిక హోలీ క్రాస్ కేథడ్రల్ చర్చిలో వైభవోపేతంగా జరిగింది . డైసీస్ పరిధిలోని నంద్యాల , కర్నూలు, ప్రకాశం, కడప, అనంతపురం, తెలంగాణ రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మత గురువులు , విశ్వాసులు హాజరై బిషప్ సంతోష్ ప్రసన్న రావును గజమాలలు , శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలకు తమిళనాడు రాష్ట్ర సిఎస్ఐ కేంద్రమైన సినాడ్ మోడరేటర్ ప్రొఫెసర్ రూబీన్ మార్క్ సతీమణి ప్రిస్కిల్లా రూబిన్ మార్క్ , రాయలసీమ బిషప్ ఐజక్ వరప్రసాద్ రావు, ఉమెన్ ఫెలోషిప్ బాధ్యులు భారతి ముఖ్య అతిథులుగా హాజరై వార్షికోత్సవ సంబురాలలో నంద్యాల బిషప్ ను సత్కరించారు. ఈ సందర్భంగా మోడరేటర్మ ప్రిస్కిలా రూబెన్ మార్క్ మాట్లాడుతూ లోక రక్షకుడైన ఏసుప్రభు మనందరికీ ఎల్లప్పుడూ స్వాంతన అందిస్తున్నందువలన దేవుని పట్ల ఆరాధనతో మెలగాలని కోరారు. నంద్యాల బిషప్ డాక్టర్ సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ దేవుడిచ్చిన ఆధ్యాత్మిక బలంతో నంద్యాల డైసిస్ ను జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు జరిగే పరిచర్యలో మత గురువులు, విశ్వాసులు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నిరంతరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నంద్యాల డైసిస్ పరిధిలో ఆధ్యాత్మిక ప్రజా ఉపయోగ నిర్మాణాలను పూర్తి చేశామని , మిషన్ ఆస్పత్రిని కార్పోరేట్ హంగులతో సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి కృషి జరుగుతుందన్నారు. మత గురువుల సంక్షేమానికి ప్రత్యేకంగా 50 లక్షల రూపాయలతో సంక్షేమ నిధి తో సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. విశ్వాసులందరూ ఆధ్యాత్మిక, సంక్షేమ కార్యక్రమాలలో తమ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

రాయలసీమ బిషప్ డాక్టర్ ఐజక్ వరప్రసాదరావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో అతి తక్కువ సమయంలో నంద్యాల డైసిస్ కు ఆధ్యాత్మిక, సంక్షేమ పథకాల అమలులో ఖ్యాతి పొందిందని వివరించారు. నంద్యాల బిషప్ సంతోష్ ప్రసన్న రావు సతీమణి బ్యూలా సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ మతగురువులు, విశ్వాసులు నంద్యాల డైసిస్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో నిత్యం సంపూర్ణ సహకారంతో భాగస్వాములు కావాలని కోరారు. మరో 14 సంవత్సరాలపాటు నంద్యాల డైసిస్ ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి వెన్నుదన్నుగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల డైసిస్ ఎగ్జిక్యూటివ్ బాధ్యులు రాజేంద్ర బాబు, ప్రభుదాస్, డాక్టర్ నందం ఇసాక్, ఎం స్టీవెన్, బండి సామెల్, 85 ఫాస్ట్రేట్ లోని 102 మంది పాస్టర్లు, మిషనరీలు, సువార్తికులు, బైబిల్ అమ్మగార్లు తో పాటు పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్

యాదాద్రి భువనగిరి/ ఆగస్టు 5 ప్రజాకలం:సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో సురక్షాకా తిరంగా కార్యక్రమంపై విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా కేవైసీ మోసాలు, డీప్ఫేక్,డిజిటల్ అరెస్ట్,సోషల్ మీడియా,ఫేక్ ప్రొఫైళ్లు, పెట్టుబడి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.తెలియని వ్యక్తులతో వ్యక్తిగత,బ్యాంకు, ఓటీపీ,పిన్ వంటి వివరాలను వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులను షేర్ చేయకుండా,ముందుగా ధృవీకరించుకోవాలని తెలిపారు.ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్,వంటి మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మోసపోవద్దని,ఎవరైనా పోలీసుల పేరుతో ఫోన్ చేసి డబ్బులు లేదా వ్యక్తిగత వివరాలు అడిగితే నమ్మవద్దని అన్నారు.సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ న్కు ఫోన్ , www.cybercrime.gov.in వెబ్సైట్లో ఫిర్యాదును నమోదు చేయాలని సూచించారు. అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని,వాటి నుంచి సురక్షితంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రముఖ సైబర్ అండ్ ఫోరెన్సిక్ నిపుణులు,స్కైటెక్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సందీప్,అత్యంత సమగ్రంగా, మరియు ఆసక్తికరంగా పిపీటీ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల తీరుతెన్నులు,సైబర్ నేరగాళు ఉపయోగించే పద్ధతులను,మరియు వాటి నుంచి రక్షించుకునే మార్గాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,గ్రంథాలయా సంస్థ చైర్మన్ అవేసి చిస్తీ,అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ,డీఎస్పీలు రవీందర్,శ్రీనివాస్ నాయుడు, పట్టణ సిఐ రమేష్,సైబర్ క్రైమ్ ప్రొఫెషనల్ సంపత్,పోలీసు ఉన్నత అధికారులు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ లో స్మార్ట్ రవాణా వ్యవస్థ

- మెరుగైన సౌకర్యాల కోసం సమగ్ర ప్రణాళిక...
- నిరాటంకమైన ప్రయాణంకు హమ్టా కసరత్తు..
- జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ అధికారులతో సమీక్ష....
- ప్రధాన,అంతర్ విభాగ రోడ్ల సమన్వయం....

**హైదరాబాద్, ఆగస్టు 5ప్రజాకలం ప్రతినిధి.**

హైదరాబాద్ మహానగరంలో స్మార్ట్ రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రనాళికులకు సిద్ధం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలను చెక్ పెట్టేలా పోలీసు, గ్రేటర్ అధికారులు కసరత్తు చేపట్టారు.అందులో భాగంగా హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.హమ్టా మేనేజింగ్ డైరెక్టర్



బి. జీవన్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నగరంలోని ప్రధాన రోడ్లు,వాటికి అనుసందానంగా ఉన్న అంతర్ విభాగాల రోడ్ల బలోపేతం పై చర్చించినట్లు తెలిపారు. సమగ్ర ప్రణాళికతో రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం,నిరాటంకమైన ప్రయాణం కోసం అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం పై విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు..నగరంలో ప్రయాణించే వాహనచోదకులు వేగంగా, సురక్షితంగా ప్రయాణించేలా సురక్షితమైన రహదారుల నిర్మాణం, ట్రాఫిక్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ జోనల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొని పలు కీలక విషయాలపై చర్చలు జరిపారు.ఈ సమీక్షాసమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ నగర జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయల్ డేవిస్, అదనపు కమిషనర్ పి. ఉదయ్ కుమార్ తదితులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి బోనాల పండుగకు పటిష్ఠ ఏర్పాట్లు

### మల్కాజిగిరి సర్కిల్లో ఆలయాలను పరిశీలించిన జోనల్ కమిషనర్



మల్కాజిగిరి,ఆగస్టు05,(ప్రజా కలం ప్రతినిధి)

బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన పౌర సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన ఏర్పాట్లను మల్కాజిగిరి జోనల్ కమిషనర్ బుధవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ఆలయాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, రహదారుల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, ఘన వ్యర్థాల నిర్వహణ, దోమల నివారణ చర్యలను సమగ్రంగా పరిశీలించారు. భక్తులకు పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అన్ని పౌర సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు.పండుగ కాలమంతా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని,భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ పేర్కొన్నారు.క్షేత్రస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్,డీఈఈ (ఎస్డబ్ల్యూఎం), డీఈఈ (ఎలక్ట్రికల్), డీడీ (యూబీడీ),ఏఈ (మెయింటెనెన్స్)తో పాటు ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 05, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ ప్రజాభవన్లో డాక్టర్ స్వర్ణలత (సహోదరి ఫౌండేషన్ మరియు మెప్మ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనిఫామ్ టైలరింగ్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సర్టిఫికెట్లు మరియు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ స్వర్ణలత సహోదరి ఫౌండేషన్ చేపట్టిన ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపిస్తూ ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని అభినందించారు.యూనిఫామ్ టైలరింగ్లో శిక్షణ పొందిన మహిళలు తమ ప్రతిభతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.అలాగే ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, డివిజన్లలో నిర్వహించి మరింత మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్ స్వర్ణలత సహోదరి ఫౌండేషన్ మెప్మ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ జాగృతి దివస్



మల్కాజిగిరి,ఆగస్టు05,(ప్రజా కలం ప్రతినిధి)

నేరేడ్మెట్ మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగృతి దివస్ కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ యాదగిరి రెడ్డి, ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య,ఎస్ఐ సాయి అవినాష్,సైబర్ వారియర్ హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య, డబ్ల్యూపీసీ స్వాతి పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి, పార్ట్టైమ్ ఉద్యోగాలు,OTP,QR కోడ్, UPI, సోషల్ మీడియా మోసాలు, మార్ఫింగ్, సెక్స్టార్షన్, ఫిషింగ్ వంటి సైబర్ నేరాల గురించి వివరించారు.

సైబర్ ఆర్థిక మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్లైన్కు కాల్ చేసి,జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.అలాగే OTP,PIN,CVV, పాస్వర్డ్లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించరాదని, అనుమానాస్పద లింకులు,QR కోడ్లు, యాప్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థులు సైబర్ భద్రతకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకుని,భద్రతా నియమాలను పాటిస్తామని తెలిపారు.

## క్రీడలకే జీఎంఆర్ పెద్దపీట..

### -క్రీడలే యువత బలం: ఎమ్మెల్యే జీఎంఆర్..

పటాన్చేరు, ఆగస్టు 5 (ప్రజా కలం )ప్రతినిధి

క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని,యువత సెల్ఫోన్లు,సామాజిక మాధ్యమాలకు పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనాలని పటాన్చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శారీరక దృఢత్వం,మానసిక ఉల్లానం,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడలు కీలకమని అన్నారు. పటాన్చేరు డివిజన్లోని ఆరిజిన్ పాఠశాలలో



నిర్వహించిన సీబీఎస్ఈ పాఠశాలల దక్షిణ మండలం--1 తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పటాన్చేరు నియోజకవర్గంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ,గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. మైత్రి మైదానంలో ఏడాది పొడవునా జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నామని,విద్యార్థులు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి పటాన్చేరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఐదు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొంటూ ఆరిజిన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో సీబీఎస్ఈ పరిశీలకుడు దుర్రై, ఆల్ఫా క్రీడా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్లు వెంకటేష్, రాంబాబు, ఆరిజిన్ పాఠశాల చైర్మన్ ప్రమోద్, క్రీడాకారులు పాల్గొన్నారు..

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# తెలంగాణ మాజీ సైనికుల కార్పొరేషన్" ఏర్పాటు చేయాలి

**- సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్ఆర్ బాబు**

**- తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



రంగారెడ్డి జిల్లా,
ఆగస్టు 05, (ప్రజా కలం)

తెలంగాణ మాజీ సైనికుల కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ని సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్ఆర్ బాబు కోరారు. ఈ సందర్భంగా బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబు తెలంగాణ రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం, ఉపాధి అవకాశాలు, పునరావాసం భద్రతా సేవల సమన్వయం కోసం "తెలంగాణ మాజీ సైనికుల కార్పొరేషన్" ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సానుకూలంగా స్పందిస్తూ, ఇతర రాష్ట్రాలలో మాజీ సైనికుల కార్పొరేషన్లు ఎలా పనిచేస్తున్నాయి, వాటి నిర్మాణం, విధి విధానాలు, ఆర్థిక నమూనా మరియు అమలు విధానాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి సమగ్ర నివేదికతో ఫైల్ను ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చైర్మన్ గా ఉన్న రాజ్య సైనిక బోర్డు సమావేశాన్ని త్వరలో నిర్వహించాల్సిన అవసరం ఉందని బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబు ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కూడా ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ, గౌరవ ముఖ్యమంత్రి అనుమతి తీసుకుని ఆ సమావేశాన్ని తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్య, నివాస భద్రత, మరియు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మాజీ సైనికులు, వీరనారులు మరియు అర్హులైన మాజీ సైనిక కుటుంబాలకు నిర్దిష్ట శాతం కేటాయింపులు చేయాల్సిన అవసరం గురించి కూడా వివరించారు. ఈ అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వం మాజీ సైనికుల సమస్యలను సానుభూతితో పరిశీలించి సాధ్యమైన పరిష్కార చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇంకా మాజీ సైనికులకు సంబంధించిన వివిధ సంక్షేమ, ఉపాధి, నివాస మరియు పరిపాలనా సమస్యలను కూడా ప్రధాన కార్యదర్శి గారి దృష్టికి తీసుకువెళ్లారు. వాటిపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుని మాజీ సైనికులకు న్యాయం జరిగేలా చూస్తామని ప్రధాన కార్యదర్శి గారు పేర్కొన్నారు. మాజీ సైనికుల సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా మరియు సానుకూల దృక్పథంతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. మాజీ సైనికుల సమస్యలను శ్రద్ధగా విని, సమయం కేటాయించి, పలు అంశాలపై సానుకూలంగా స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారికి సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే ముద్దు

**"తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం --ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ముస్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు**



గజ్వేల్:05 ఆగస్టు
( ప్రజా కలం ప్రతినిధి)

శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే తొలి వరం,తొలి టీకా అని వైద్య నిపుణులు సూచిస్తుంటారు. ఈ సందేశాన్ని ప్రతి తల్లికి చేరవేసే లక్ష్యంతో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు దుస్తులను పంపిణీ చేసి, తల్లిపాల ప్రాధాన్యంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు దుస్తులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, "డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే ముద్దు" అనే సందేశాన్ని ప్రతి తల్లి జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలను అందించడం ఎంతో అవసరమని తెలిపారు. తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు,రోగనిరోధక శక్తి సహజంగానే లభిస్తాయని వివరించారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడటమే కాకుండా అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని ఆమె పేర్కొన్నారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యానికీ అనేక ప్రయోజనాలు చేకూరుతాయని,ప్రతి తల్లి ఈ విషయాన్ని గుర్తించి తమ బిడ్డకు తల్లిపాలనే అందించాలని పిలుపునిచ్చారు. సమాజంలో తల్లిపాలపై మరింత అవగాహన పెంపొందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు, వైద్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం. విజయ నిర్మల,ఆయా రేణుక,డాక్టర్ కిరణ్మయి,ఏఎన్ఎం వై. సరస్వతి,ఆశా కార్యకర్తలు భావన,అమృత,పద్మతో పాటు చిన్నారులు,మహిళలు పాల్గొన్నారు.

# రూ.8 లక్షల విలువైన 290 క్వింటాళ్ల అనుమానిత పీడీఎస్ సన్నబియ్యం పట్టివేత

**గౌరారం పోలీసుల తనిఖీల్లో లారీ స్వాధీనం**

**- హైదరాబాద్ నుంచి గుజరాత్‌కు అక్రమ రవాణాపై కేసు నమోదు**

గజ్వేల్ నియోజకవర్గం:05 ఆగస్టు 2026( ప్రజా కలం ప్రతినిధి) సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని గౌరారం పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ. 8 లక్షల విలువైన 290 క్వింటాళ్ల అనుమానిత ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) సన్నబియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. రవిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ జె. ఆరోగ్యం తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా గుజరాత్ రిజిస్ట్రేషన్ +జీ03దీఎ9973 నంబర్ లారీ అనుమానాస్పదంగా కనిపించింది. లారీని తనిఖీ చేయగా ఫోర్టిఫైడ్ రైస్ కర్నెల్స్ (ఎఫ్ఆర్‌కే) కలిసిన అనుమానిత పీడీఎస్ సన్నబియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందించగా,అసిస్టెంట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ (ఏసీఎస్ఓ) మేటపల్లి సాయి రవి సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. విచారణలో లారీ డ్రైవర్ దాసా రామ్‌దేవ్ హజాభాయ్ తెలిపిన వివరాల ప్రకారం, యజమాని పలాడి చింతన్న ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని తుక్కుగూడ టోల్‌ప్లాజా ఎగ్జిట్ నంబర్--15 సమీపంలోని ఓ గుర్తుతెలియని గోదాం నుంచి బియ్యాన్ని లోడ్ చేసి గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించాడు. అయితే బియ్యం యజమాని, సరుకు పంపిన వ్యక్తి, లోడ్ చేసిన వారి వివరాలు తనకు తెలియవని తెలిపాడు. తనిఖీ సమయంలో లారీలో ఉన్న బియ్యానికి




సంబంధించి ట్యాక్స్ ఇన్‌వాయిస్, కొనుగోలు బిల్లు, ఈ–వే బిల్, డెలివరీ చలాన్,స్టాక్ ట్రాన్స్‌ఫర్ చలాన్ తదితర చట్టబద్ధ పత్రాలు ఏవీ లేకపోవడంతో అధికారులు అక్రమ రవాణాపై అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం బియ్యం నమూనాలను సేకరించి సీల్ వేసి పరీక్షల కోసం భద్రపరిచారు. ఘటన స్థలంలో నిల్వ సౌకర్యం లేకపోవడంతో స్వాధీనం చేసుకున్న 29 వేల కిలోల (290 క్వింటాళ్ల) బియ్యాన్ని పోలీసు బందోబస్తుతో మర్కూక్ మండలం నర్సన్నపేట గ్రామంలోని శ్రీ రామాంజనేయ అగ్రో ఇండస్ట్రీస్ గోదాముకు తరలించి భద్రపరిచారు. ప్రాథమిక విచారణలో ఈ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందినదిగా అధికారులు అనుమానిస్తున్నారు .అత్యావసర వస్తువుల చట్టం--1955, తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (కంట్రోల్) ఆర్డర్--2016 నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇతర రాష్ట్రానికి అక్రమంగా తరలించే ప్రయత్నం జరిగినట్లు గుర్తించినట్లు సీఐ డి.రవిరాజు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# ఎన్ఓసీ కోసం బరితెగించిన జూనియర్ కాలేజీలు

**హైడ్రా కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసిన 52 యాజమాన్యాలు**

**జులై 4న లేక్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు...**

**మొదటి దశలో ఏడు,రెండో దశలో 45**

**కాలేజీల పై కేసులు,కొనసాగుతున్న దర్యాప్తు**




హైదరాబాద్,
ఆగస్టు 5 ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్ మహానగరంలో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి చేశారు అధికారులు. సామూహిక రెసిడెన్షియల్ భవనాలు అయినా... కమర్షియల్ భవనాలు ఏవైనా సరే సేఫ్టీ కోసం తప్పనిసరిగా క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకోవాలి.. హైడ్రా వచ్చిన తరువాత అధికారులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారని చెప్పక తప్పదు ..హైడ్రా ప్రభాతవంతో కొన్నిజూనియర్ కాలేజీల యాజమాన్యాలు అడ్డదారుల్లోకి వెళ్లారని అధికారులు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ ఎన్ఓసీ కోసం నగరంలో పేరుగాంచిన జూనియర్ కాలేజీ మేనేజ్ మెంట్ కమిషనర్ స్థాయి అధికారి సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశారని హైడ్రా అధికారులు వెల్లడించారు. నగరంలో నడుస్తున్న పలు జూనియర్ కాలేజీలు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఫైర్ ఎన్ఓసీ పత్రాలను రూపొందించి వాటిని ఇంటర్మీడియట్ విద్యా మండలికి సమర్పించినట్లు తెలిపారు. కాగా ఇప్పటికే పలు కాలేజీలకు అనుతి లేకుండానే నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వాటి పై చట్టపరమైన చర్యలు చేపట్టారు. కాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసింద్ కాగా ఆయన సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశారని ధ్రువపత్రాల పరిశీలనలో భాగంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు.

తొలిదశలో 7 కాలేజీలు,జులై 4న ఫిర్యాదు..

మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల జిల్లాల ఇంటర్మీడియట్ విద్యా మండలికి సమర్పించిన ఫైర్ ఎన్ఓసీ పత్రాలను పరిశీలించగా కమిషనర్ సంతకం పై అనుమానం వ్యక్తమైంది. అనంతరం అసలు రికార్డులతో సరిపోల్చి చూడగా సంతకం ఫోర్జరీ జరిగినట్లు అధికారులు గుర్తించి సమాచారం అందించారు. విషయం తెలిసిన హైడ్రా అధికారులు సంబంధిత కాలేజీల పై చట్టపరమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇదే విషయంలో హైడ్రా అడిషనల్ డైరెక్టర్ జులై 4న లేక్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో లేక్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఎనిమిది ప్రైవేట్ జూనియర్ కాలేజీలపై కేసులు నమోదు చేశారు. బర్కత్‌పురలోని హైందవీ జూనియర్ కాలేజీ, ఎస్ఆర్ నగర్‌లోని రెసోనెన్స్ జూనియర్ కాలేజీ, మెహిదీపట్నంలోని ప్రియాంక జూనియర్ కాలేజీ, విద్యానగర్‌లోని మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ, చంద్రాయణ గుట్టలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, చిక్కడపల్లిలోని న్యూ ఎరా జూనియర్ కాలేజీ, శివరాంపల్లిలోని షాహీన్ జూనియర్ కాలేజీ, తెల్లాపూర్‌లోని వశిష్ట జూనియర్ కాలేజీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

రెండో దశలో 54 కాలేజీలు

రెండో దశలో మరో 60 ప్రైవేట్ జూనియర్ కాలేజీలు సమర్పించిన ఫైర్ ఎన్ఓసీ పత్రాలను అధికారులు స్క్రూటినీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి పత్రాన్ని అసలు రికార్డులతో సరిపోల్చి పరిశీలిస్తున్నామని, ఎక్కడైనా అక్రమాలు వెలుగులోకి వస్తే ఆయా విద్యాసంస్థలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఇంటర్మీడియట్ విద్యా మండలికి హైడ్రా లేఖ..

హైడ్రా కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని అధికారులు ఇంటర్మీడియట్ విద్యా మండలికి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విద్యా మండలి ఎలా స్పందిస్తుంది? ఎటువంటి చర్యలు తీసుకుంటుంది అన్నది తెలియాల్సి ఉంది..ఫోర్జరీ వ్యవహారం బయటకు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫైర్ సేఫ్టీ అనుమతులు, ధ్రువపత్రాల జారీ విధానం, వాటి ప్రామాణికతపై చర్చ మొదలైంది. విద్యార్థుల భద్రతకు రాజీ ఉండబోదని, నకిలీ పత్రాలు సమర్పించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# హరీశ్‌రావుపై వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ నేత

**కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్**

గజ్వేల్:05 ఆగస్టు 2026 ( ప్రజా కళా ప్రతినిధి )

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఆనవాళ్లు లేకుండా చేస్తారని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభ పక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలపై నిరంతరం ప్రశ్నిస్తున్న హరీశ్‌రావును లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. హరీశ్‌రావుతో పాటు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు గడిచినా ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రూ. 4 లక్షల కోట్ల అప్పు చేసినప్పటికీ ఒక్క కొత్త ప్రాజెక్టును కూడా నిర్మించలేదని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రైతులకు సాగునీరు, 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టి మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. క్షుద్రపూజల పేరుతో ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని అన్నారు. ప్రపంచం సాంకేతికత వైపు దూసుకెళ్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమర్శలకే పరిమితమైందని విమర్శించారు. ఇంజినీరింగ్



విద్యార్థులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన తప్పుబట్టారు. విద్యార్థులను కించపరిచే విధంగా మాట్లాడటం బాధ్యతాయుతమైన నాయకత్వానికి తగదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు,పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా,మండల అధ్యక్షుడు బెండ మధు, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, మామిడి శ్రీధర్,గోలి మమతా సంతోష్, కాముని మురళి,కనకసేన,కోట బాబు, మాజీ కౌన్సిలర్లు గుంటుకు రాజు, మరికంటి కనకయ్య,కొలుగూరు సర్పంచ్ స్వామి,లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి, నాయకులు పుల్ల బి,రఘుపతి రెడ్డి, పాల రమేష్ గౌడ్,అహ్మద్,ఉమర్, హనుమంత్ రెడ్డి,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు చెల్లిస్తావా! రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తావా?

గజ్వేల్:05 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఫీజుల బకాయి -- బీజేపీ లాడాయి " కార్యక్రమంలో భాగంగా ఈరోజు గజ్వేల్ పట్టణంలో బిఎంఆర్ డిగ్రీ విశ్వతేజ, ప్రగతి జూనియర్ కాలేజ్ సంతకాలు సేకరణ మిస్డ్ కాల్ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంతకాల సేకరణ మిస్డ్ కాల్ ఇచ్చి కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజుల బకాయిల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఉద్యోగాలు అడిగిన యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరాశ మాత్రమే మిగిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న పరిస్థితులకు నైతిక బాధ్యత వహించాలని విమర్శించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా ఆ హామీ అమలులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని పేర్కొన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగులకు





ఇచ్చిన మాట ఏమైంది? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, నియామకాల క్యాలెండర్ వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, యువత భవిష్యత్తుతో చెలగాటమాడటం మానుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు బీజేవైఎం పోరాటం ఆగదని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మనోహరబాద్ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్,బీజేవైఎం జిల్లా నాయకులు సదానంద్ గౌడ్,రెడ్డెమైన లింగం,ఆర్కే యాదవ్,బబ్బురి రవీందర్ గౌడ్,బీజేపీ గజ్వేల్ పట్టణ, మండల కుకూనూరి పల్లి,మండల నాయిని సందీప్ కుమార్,బార్ అరవింద్,బోనాల రాజు,బీజేవైఎం నాయకులు మంద వెంకట్,నరేష్ గౌడ్,మహేష్ చారి, ప్రవీణ్,మెతుకు కరుణాకర్,సాయికిరణ్,రాజేశ్వర్ చారి,మలిపెద్ది రమేష్,చందు,అఖిల్,కొనమైన అరుణ్,రొట్టెల రాహుల్,సుదర్శన్,సందీప్ కుమార్, హరిబాబు,నాని తదితరులు పాల్గొన్నారు.




## హరీష్ రావు పై నిరాధార ఆరోపణలు మానాలి

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్.సీ. సంతోష్

గజ్వేల్: 05 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సనాతన ధర్మాన్ని గౌరవిస్తూ దేవాలయాలను సందర్శిస్తే,దానికి క్షుద్ర పూజలంటూ రంగు పులుముతున్న కాంగ్రెస్ నాయకులకు పిచ్చి పట్టిందని గజ్వేల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్.సీ.సంతోష్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికే రేవంత్ రెడ్డి ఇటువంటి క్షుద్ర నాటకాలు,తాంత్రిక మాయాజాలం, క్రిమినల్ డ్రామాలకు తెరలేపిందని విమర్శించారు.కర్ణాటకలోని కొల్లూరు మూకాంబికా దేవాలయం వేల సంవత్సరాల చరిత్ర కలిగిన దివ్యక్షేత్రం అది.జగద్గురు ఆదిశంకరాచార్యులచే అభివృద్ధి చెందిన,అక్షరాభ్యాసాలకు మరియు విద్యాభ్యాసానికి ప్రసిద్ధి చెందిన ఆ ఆలయాన్ని "క్షుద్ర పూజల నిలయం" అని వ్యాఖ్యానించడం కోట్లాది మంది హిందువుల నమ్మకాలను హేళన చేయడమేనని, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎలాంటి ఆధారాలు లేకుండా బాధ్యతారాహిత్యంగా,మాట్లాడడం అత్యంత శోచనీయమని పేర్కొన్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రజలను ముఖాముఖి కలిసి, వారి సమస్యలను పరిష్కరించే ఏకైక నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు అని, అలాంటి నాయకుడు ప్రజల చెడు కోరుకుంటాడని అనడం కాంగ్రెస్ నేతల వివేకహీనతకు నిదర్శనమన్నారు. మా నాయకుడిపై పిచ్చి ప్రేలాపణలు చేయడం మానేసి, ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను ఎలా నెరవేరుస్తారో ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## శ్మశాన వాటిక నిర్మాణాన్ని అడ్డుకున్న డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు

గజ్వేల్:05 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్



కాలనీ వద్ద బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాలనీకి సమీపంలో వైకుంఠధామం (శ్మశాన వాటిక) ఏర్పాటు చేయడానికి అధికారులు చేపట్టిన చర్యలను వ్యతిరేకిస్తూ లబ్ధిదారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా



బోరుబావి తవ్వేందుకు వచ్చిన బోర్ బండిని అడ్డుకుని పనులను నిలిపివేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ, నివాసాల మధ్యలో శ్మశాన వాటికను ఏర్పాటు చేయడం వల్ల చిన్నారులు, వృద్ధులపై మానసిక, సామాజిక ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు నివసిస్తున్న ప్రాంతానికి సమీపంలో కాకుండా జనసంచారం తక్కువగా ఉండే మరో అనుకూల స్థలంలో వైకుంఠధామాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే కలెక్టరేట్ లేదా ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని లబ్ధిదారులు హెచ్చరించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు,రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని లబ్ధిదారులతో చర్చలు జరిపారు. వారి అభ్యర్థనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పరిస్థితి ప్రస్తుతం అదుపులోకి వచ్చింది.

## శ్రీహిల్స్ కాలనీ ఫేజ్-2లో రూ.12 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘువేందర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 05,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం నాదర్గుల్ డివిజన్ పరిధిలోని శ్రీహిల్స్ కాలనీ ఫేజ్-2లో ప్రజల ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.12 లక్షల వ్యయంతో నేడు ఘనంగా శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా బోయపల్లి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేసే దిశగా



కృషి కొనసాగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి(నాదర్గుల్ డివిజన్ అధ్యక్షులు) వెంకటేష్ గౌడ్, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, వినోద్ నాయక్, శ్రీహిల్స్ కాలనీ అధ్యక్షులు రమేష్ గౌడ్, నరసింహ గౌడ్, వెంకటేష్, కిరణ్, రవి కాంత్ రెడ్డి, దిలీప్ రెడ్డితో పాటు కాలనీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీవితాన్ని మార్చే శక్తి చదువుకే ఉంది

### విలువలతో కూడిన విద్య నేటి తరానికి అందించాలి

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన

### లీడ్ ఇండియా అధినేత మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 05, (ప్రజా కలం)

నేటి తరానికి నైపుణ్య శిక్షణతోపాటు విలువలతో కూడిన విద్యను అందించాలని లీడ్ ఇండియా అధినేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పాటిగడ్డ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, జూనియర్ కాలేజీ లో కె ఎల్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్య శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు.యువత బంగారు భవిష్యత్ అంతా చదువుపైనే ఆధారపడి ఉందన్నారు. ఒక్కరోజు కూడా వృధా చేయకుండా ఏరోజు చెప్పిన పాఠాలు, టీచర్ల సూచనలను అదే రోజు మననం చేసుకుని పాటించాలని కోరారు. ప్రపంచ గమనాన్ని, జీవితాన్ని ఉన్నత స్థితికి మార్చే శక్తి




ఒక్క చదువుతోనే సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భవిష్యత్ తరాలకు సూచించారు.

## హౌసింగ్ సమస్యలపై తెలంగాణ హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ కి వినతిపత్రం

### =పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు..

### =మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి.



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 5 :

మహబూబ్‌నగర్ పరిధిలోని హౌసింగ్ సమస్యలపై తెలంగాణ హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ కి వినతిపత్రం మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అందజేశారు.మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పేదల గృహ నిర్మాణ సమస్యలు, పెండింగ్ మౌలిక వసతుల కల్పన మరియు శిథిలావస్థకు చేరిన ఇళ్ల పునర్నిర్మాణంపై మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ మారేపల్లి సురేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో దృష్టి సాధించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్, IAS ని డిప్యూటీ మేయర్ శ్రీ మారేపల్లి సురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ౡ మౌలాలీ గుట్ట డబుల్ బెడ్‌రూమ్ (2BHK) ఇళ్ల కేటాయింపు ఒ మౌలిక వసతులుౡ మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మౌలాలీ గుట్ట ప్రాంతంలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుదీకరణ వంటి మౌలిక సదుపాయాల (Infrastructure) పనులు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు.ౡ నిధుల మంజూరుతో పాటు పనులు త్వరితగతిన పూర్తయితే, నిరుపేదలైన అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పారదర్శకంగా కేటాయించి, వారికి సొంతింటి కల నెరవేరుతుంది అని డిప్యూటీ మేయర్ మీ= ఆకాంక్షించారు.

= బండమీదిపల్లి రాజీవ్ గృహ కల్ప పునర్నిర్మాణం:

బండమీదిపల్లి ప్రాంతంలో గతంలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప హౌసింగ్ బ్లాక్‌లు కాలక్రమేణా తీవ్రంగా దెబ్బతిని, ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైన శిథిలావస్థకు చేరుకున్నాయి.అక్కడ నివసిస్తున్న కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సదరు భవనాల స్థానంలో మరియు అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాల్లో నూతన గృహ సముదాయాలను నిర్మించాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని ఎండీ గారికి వినతి పత్రం అందించారు.

శిథిలావస్థలో ఉన్న బ్లాక్‌లలో నివసిస్తున్న బాధితులకు ప్రత్యామ్నాయంగా నూతన గృహాలను నిర్మించి ఇవ్వడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని స్పష్టం చేశారు.

డిప్యూటీ మేయర్ శ్రీ మారేపల్లి సురేందర్ రెడ్డి అందించిన నివేదికపై తెలంగాణ హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ శ్రీ వి.పి. గౌతమ్, సానుకూలంగా స్పందించారు. మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలోని మౌలాలీ గుట్ట 2దీఎఖ ఇళ్ల పెండింగ్ నిధుల ప్రతిపాదనలను పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

బండమీదిపల్లి రాజీవ్ గృహకల్ప ఇళ్ల పరిస్థితిపై తక్షణమే స్థానిక హౌసింగ్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సర్వే నిర్వహించి, నివేదిక ఆధారంగా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



## అర్హులైన పేద కుటుంబాలకి ప్రాధాన్యత ఇవ్వాలి

### =డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటించాలి.

### =జిల్లా కు నియమించిన ప్రత్యేక అధికారి వి.పి. గౌతం ఆదేశించారు.

మహబూబ్ నగర్ ప్రజాఫలం ప్రతినిధి ఆగస్టు 5 :

డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటించి నిజమైన అర్హులైన పేద కుటుంబాలకే ప్రాధాన్యం ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ ఎం.డి., కార్యదర్శి,ఎల్ నినో పై ప్రభుత్వం జిల్లా కు నియమించిన ప్రత్యేక అధికారి వి.పి. గౌతం ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఖాళీగా ఉంచకుండా వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని, రెండు పథకాల లబ్ధిదారుల జాబితాలను కృత్రిమ మేధ (AI) సాయంతో సరిపోల్చి ఒకే వ్యక్తికి రెండు పథకాల ప్రయోజనం అందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గృహనిర్మాణ, రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్, రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఇప్పటికీ పంపిణీ చేయకుండా పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను, ఇప్పటికే గుర్తించిన డబుల్ బెడ్రూం అర్హుల జాబితాను 360 డిగ్రీ డాటా తో పరిశీలించి అనర్హులను తొలగించి అర్హులకు కేటాయించాలని గౌతమ్ సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఇతర తక్కువ వేతనాలతో పనిచేసే ప్రభుత్వ సేవల సిబ్బందిని కేవలం ఉద్యోగం ఆధారంగా అనర్హులుగా ప్రకటించరాదని, వారి కుటుంబ పరిస్థితులు, ఆదాయం, ఆస్తులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి తిరస్కరణకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఎక్కువకాలం ఖాళీగా ఉంచితే ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటూ,వెంటనే లబ్ధిదారులకు కేటాయించి విద్యుత్, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. కేటాయించిన ఇళ్లలో నివసించకుండా తాళాలు వేసి వేరే ప్రాంతాల్లో ఉంటున్న వారి వివరాలను పరిశీలించి అవసరమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా వినియోగంలో లేని ఇళ్లను తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులకు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాలను కృత్రిమ మేధ ద్వారా సరిపోల్చాలని సూచించారు ఆధార్ నంబర్ లేకున్నా పేర్ల ఆధారంగా కూడా వివరాలను పోల్చి ఒకే వ్యక్తి రెండు జాబితాల్లో ఉన్నారా అనే విషయాన్ని గుర్తించాలని, సాంకేతికంగా ధృవీకరణ పూర్తైన తర్వాత నిర్భయంగా ఇళ్ల కేటాయింపు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమీక్షలో భాగంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల పరిధిలో పూర్తయిన, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు పంపిణీ చేసిన ఇళ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ గృహాల రెండో దశ అమలుపై సమీక్షిస్తూ గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తప్పనిసరిగా తొలి ప్రాధాన్యం ఇవ్వాలని గౌతమ్ స్పష్టం చేశారు. రాజకీయాలు లేదా ఇతర అంశాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హుల ఎంపిక జరగాలని సూచించారు. కొత్త ఇళ్లు, రూఫ్ రీప్లేస్‌మెంట్‌కు అర్హులైన వారి వివరాలను ఒకే సమగ్ర ప్రతిపాదనగా సిద్ధం చేయాలని ఆదేశించారు.రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన, గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. గోడలు బాగుండి పైకప్పు మాత్రమే దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. గుడిసెల్లో నివసించే వారికి ఇళ్లు మంజూరైన తర్వాత నిర్మాణం పూర్తయ్యే వరకు ఇంజినీర్లు, అధికారులు బాధ్యతగా పర్యవేక్షించి అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని ఆదేశించారు.జడ్చర్లలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలపై కూడా గౌతమ్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. కాంట్రాక్టర్‌కు ఇప్పటివరకు చేసిన చెల్లింపులు, పెండింగ్ బకాయిలు, మిగిలిన పనుల విలువపై పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. అవసరమైతే పాత కాంట్రాక్టును రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అదనపు చెల్లింపులు జరిగి ఉంటే వాటిని రికవరీ చేసే చర్యలు చేపట్టాలని సూచించారుఅంతకుముందు గౌతమ్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఏనుగొండలోని మౌలాలి గుట్టలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ గృహాలను సందర్శించి లబ్ధిదారుల నివాసం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. అక్కడ ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గమనించిన ఆయన, వెంటనే లబ్ధిదారులను గుర్తించి వాటిని అర్హులైన వారికి అప్పగించాలని అన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉంది.

### =వాతావరణ పరిస్థితుల ననుసరించి వర్షాధార ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి.

### =జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు..




మహబూబ్ నగర్
ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 5 :

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో రానున్న రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున,వాతావరణ పరిస్థితుల ననుసరించి వర్షాధార ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి మహబూబ్‌నగర్ జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన శాఖల,మిషన్ భగీరథ,ప్రణాళిక శాఖ అధికారులతో ఎల్‌నినో పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళిక అమలు,వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, నీటి లభ్యతపై సమీక్ష నిర్వహించారు.సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు విస్తీర్ణం, వర్షపాతం పరిస్థితులు, గత ఏడాదితో పోల్చిన పంటల సాగు వివరాలను వివరించారు.గత వానాకాలంతో పోలిస్తే ఈ ఏడాది పంటల సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం వానాకాలం సీజన్‌లో సుమారు 3 లక్షల 91 వేల 320 ఎకరాల్లో పంటలసాగు జరగగా, ఈ వానాకాలం సీజన్‌లో మొత్తం సాగు విస్తీర్ణం సుమారు 3 లక్షల 9 వేల 643 ఎకరాలకు చేరుతుందని అంచనా వేస్తున్నామని చెప్పారు. దీంతో గత ఏడాదితో పోలిస్తే సుమారు 81 వేల 685 ఎకరాల మేర సాగు తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు.గత వానాకాలం సీజన్ లో 2,32,169 ఎకరాల్లో వరి సాగు చేయగా ఈ సీజన్ పూర్తి అయ్యే నాటికి వరి 1,65,000 ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.ఈ 81,685 ఎకరాల్లో తగ్గిన విస్తీర్ణానికి అనుగుణంగా శాస్త్రవేత్తల సిఫారసుల మేరకు కంటింజెన్సీ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రైతులను తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పంటల వారీగా పరిశీలిస్తే గత ఏడాదితో పోలిస్తే వరి సాగు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని, పత్తి సాగు కూడా కొంత తగ్గుతుందని వివరించారు. అయితే కంది సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందన్నారు. మొక్కజొన్న సాగు కూడా తగ్గుతుందని తెలిపారు. ముఖ్యంగా వరి, పత్తి పంటలపైనే ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని పేర్కొన్నారు.

వర్షపాతం విషయానికి వస్తే, గత ఏడాది సాధారణం కంటే 20.5 శాతం అధిక వర్షపాతం నమోదైందని, ఈ ఏడాది -11.4 శాతం స్వల్ప లోటు ఉన్నప్పటికీ మొత్తం మీద సాధారణ వర్షపాత పరిస్థితులే ఉన్నాయని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు కోలుకున్నాయని చెప్పారు.

రైతులు గతంలో మాదిరిగానే వరి సాగుకు ఆసక్తి చూపుతున్నారని, ముఖ్యంగా చెరువుల ఆయకట్టు, బోర్ల ఆధారిత తక్కువ ఎత్తులో ఉన్న భూముల్లో వరికి అనుకూల పరిస్థితులు ఉండటంతో ఇతర పంటలకు మారడం అంత సులభం కాదని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. అలాంటి భూముల్లో ఇతర పంటలు సాగు చేస్తే నీరు నిల్వ ఉండటం వల్ల నష్టాలు సంభవించే అవకాశం ఉందన్నారు. దీనిపై స్పందించిన ప్రత్యేక అధికారి వి.పి. గౌతమ్, మెట్టు భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం ఒక్క ఏడాదితో ముగిసిపోయే సమస్య కాదని, దీర్ఘకాలిక దృష్టితో రైతులను తక్కువ నీటి అవసరమున్న పంటల వైపు మళ్లించే వ్యూహం అవసరమని అన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా కంది, రాగులు, ఆముదం,ఉలవలు, కూరగాయల వంటి పంటలను ప్రోత్సహిస్తున్నామని, వాటికి అవసరమైన విత్తనాల లభ్యత కోసం పరిశోధనా కేంద్రాలు, విత్తన సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు.ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ, రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలంటే కేవలం సూచనలు సరిపోవని, విత్తనాల లభ్యత, సబ్సిడీలు, మార్కెటింగ్, కొనుగోలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఆముదం, కూరగాయలు వంటి పంటలకు అవసరమైన విత్తనాలు అందించాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలను సూచించే ముందు వాటి కొనుగోలు, మార్కెటింగ్, ధరల భరోసాపై సమగ్ర కార్యాచరణ ఉండాలని సూచించారు. కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు మల్చింగ్, డ్రిప్, ఇతర ఉద్యానవన పథకాల కింద అందుబాటులో ఉన్న సబ్సిడీలను రైతులకు విస్తృతంగా అందించాలని, అవసరమైన సామగ్రి సకాలంలో అందేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేయాలని గౌతమ్ ఆదేశించారు.హార్టికల్చర్ శాఖ అధికారులు జిల్లాలో కూరగాయల సాగు విస్తరణ, పంటల వైవిధ్యీకర...